## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| క్రీస్తుయేసు సేవ- | బిషప్ గొంది థియోడర్ మార్కు,నంద్యాల | 4 |
| ప్రజాపతి బలియాగం | రెవ.జె.లాజరస్, జమ్మలమడుగు | 6 |
| ఏడుపండుగలు | డి.అబ్రహాం శామ్యేల్ శర్మ, నిడుబ్రోలు | 8 |
| Base Camp | Rudi Lack | 9 |
| స్వవార్తలు - అస్వస్థలు | డా॥ కె. దేవిడ్‌లివింగ్‌స్టన్, మార్కాపురం | 10 |
| ఫాదర్ హయ్యర్ | ప్రొ ॥ టి.యస్.వి. ప్రసాదరావు, గుంటూరు | 12 |
| ఆగష్టునెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్, ఏలూరు | 15 |
| విశ్వాసంలో మరో మెట్టు | కొడవటికంటి | 16 |
| ఎస్తేరు నా కెంతో... | శ్రీమతిరత్నకుమారి, కరీంనగర్ | 18 |
| పాఠకుల వేదిక | డా॥ రావూరి కృపారావు, బాపట్ల | 19 |
| పౌలు - తెక్లా | హన్నాకృప డెస్క్ | 20 |
| ప్రార్థించి నెమ్మది.... | శ్రీమతి చోరగుడి కనికరమ్మ, కోలవెన్ను | 22 |
| హైదరాబాదు సహోదరి | హన్నాకృప డెస్క్ | 23 |
| చీకటి నుండి..... | బ్రదర్ యం.జడ్.కె.గాజి, వరంగల్ | 24 |
| అల్ఫా ఓమెగ...... | బి.ఎ. విజయం, బేస్తవారిపేట | 26 |
| యేసు కథ | కొడవటికంటి | 28 |
| కవితా స్రవంతి | పింగళి పాండురంగారావు,నెల్లూరు | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 30 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ. 200/-**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పుడే ఆన్‌లైన్‌లో వేయండి.**


# HANNA KRUPA®

**Christian Devotional Monthly Magazine**

**సంపుటి : 10** **సంచిక : 3**


**ప్రభువగు యెహోవాయే నాకు బలము**

THE NATIONAL CHURCH OF INDIA 1958


Editor :

**Rev. Nathaniel R. Kodavatikanti,**
B.Th.,M.A.,M.Phil

Cell : 9908822365

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Pastor, Hannahkrupa Memorial Church

Bangalore

Hon. Advisor :

**Yadavalli Prasada Rao**

Pay & Accounts Officer, Warangal

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Superintendent, Sri Rajareddy Hospital

Pulivendula

**Bishop.Rev. Dr. M.S. Santhavardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Sri Parvathi Nursing Home, Besthavaripeta


**ఆన్‌లైన్ అకౌంట్ నెం. : 10957294362**

**బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు సెల్ : 9866716506**

# జీవనమంతయు...



కొలస్సె సంఘమునకు పౌలుగారు వ్రాసిన ఉత్తరంలో మూడవ అధ్యాయము అయిదవ వచనము చివరిలో – విగ్రహారాధినయైన ధనాపేక్షను చంపివేయుడి అని చెపుతూ ... ఈ విషయం చెప్పాడు.

ధనాపేక్ష – విగ్రహారాధనయైతే – ధనాపేక్ష కలిగి ఉంటే విగ్రహారాధికులమని చెప్పాలి.

మోషే మొదటిసారి "సినాయి" పర్వతము మీదకి ఎక్కివెళ్ళి దిగిరావటం ఆలస్యం చేస్తే ప్రజలు అహరోను మీద విరుచుకుపడ్డారు. ఆయన – మీ దగ్గర ఉన్న బంగారం తెమ్మంటే వాళ్ళు వారి చెవులుకున్న బంగారాన్ని అహరోనుకు ఇచ్చారు. అతను విగ్రహాన్ని చేసాడు. విగ్రహానికి వారు వేరే ఐగుప్తుదేశపు దేవుళ్ళ పేర్లు పెట్టలేదు. వారందరు ఐగుప్తు నుండి వారిని వెలుపలికి రప్పించిన "దేవుడు" అన్నారు. అహరోను అయితే – ఆ విగ్రహాన్ని "యెహోవా" అని, రేపు యెహోవాకు పండుగ అన్నాడు. వారి ధనాన్ని (బంగారమును) వారు దేవునిగా రూపొందించారు. ఐగుప్తీయుల వద్ద నుండి దోచుకొనిన దానితో వారు దేవున్ని తయారుచేసుకున్నారు.

ఈ లోకములో మనం జీవించినంతకాలము తినటానికి, కట్టుకోటానికి డబ్బులు కావాలి. నిజమే! యేసుప్రభువు తన శిష్యులకు నేర్పిన ప్రార్థనలో, నేటి అనుదిన ఆహారమును దినదినము మాకిమ్ము అని ప్రార్ధించ మన్నాడు. కాని నేటి ఆహారమునకు కావలసినంత సొమ్ము మాకిమ్మని అడగమనలేదు. దేవుని సేవకై మనం ప్రార్ధన చేసేటప్పుడు ఫలాన పనికి ఇంత డబ్బు ఇవ్వయ్యా! అని అడుగుతుంటాము. ఆ డబ్బుతో ఆ పని మనమే చెయ్యాలని, అందువలన కొంత మనకు తెలియకుండానే మన కొరకు ఖర్చు అవుతుంది. మనం చేసే పని దేవుడు చెప్పిన పని అయి ఉండాలి. కాని మనం ఏదో ఒక పనిని యేర్పాటు చేసుకోని ఆ పనికై ఆయనను డబ్బులు అడగకూడదు.

ఆయన పని చెయ్యమని చెప్పితే, ఆ పనికి డబ్బులు ఇవ్వవలసిన పని ఆయనదే కదా! అనేక పనులు మనం చేస్తుంటాము అవన్నీ సేవలో అనేక బాగాలే. ఆయన రాజ్యము కొరకే, ఆయన చిత్తము నెరవేరబడుటకే అయితే ఆయనను మనం డబ్బులు అడగటమెందుకు, మనం ఆయన సేవకులము అయితే మన పోషణకై, ఖర్చులకోసం, పిల్లలకోసం ఆయనను అడగటమెందుకు? మనకు ఆయన ఇవ్వాలి, ఇస్తాడు మనం అంత వరకు ఆగలేక అన్యాయము చేస్తాము. ఆయన మర్చిపోయాడేమోనని ఆయనకు సమయ సందర్భాలు తెలియవని అప్పు చేస్తాము. అందువలన తిప్పలు మనకే! ఆయన వచ్చి, ఈ నా సేవాసంబంధమైన పని నిన్నెవరు చెయ్యమన్నారు? అంటే ఏమి జవాబు ఇస్తాము. మీరును, మీకు ఆజ్ఞాపించినవన్నియు చేసిన తర్వాత మేము నిష్ ప్రయోజకులమైన దాసులము. మేము చేయవలసినవే చేసియున్నామని చెప్పుడి అన్నాడు లూకా 17:10. కాబట్టి చెప్పే పని విషయములో మనం ఆలోచించ వలసినదే కాని ఆ పని చెయ్యటానికి కావలసిన ధనమును గూర్చి ఆలోచిస్తుంటే అది మనకు విగ్రహాము, దానిని మనం ఆరాధించి విగ్రహారాధికులము అవుతాము. దేవుని పని మన అలస్యము వలన ఆగుతుందే కాని డబ్బులేక ఆగదు. ఎట్లయినా ఆయన చిత్తము నెరవేర్చబడేటప్పుడు మన ఆరాధన ఆయనను గురించి మాత్రమే కాని విగ్రహాము మీదకి పోకూడదు.

మన హృదయాన్ని ఏ విషయాలతో నింపు కుంటామో, అది మనకు విగ్రహారాధన అవుతుంది. దేవుని

**తరువాయి భాగం 25 వ పేజిలో**

సాక్ష్యము

# క్రీస్తు యేసు సేవలో నా అనుభవాలు 14

బిషప్. గొంది థియోడర్ మార్కు, నంద్యాల

సంఘసేవలోను సంఘాభివృద్ధిలోను సంఘ పరిపాలనలోను ప్రపంచ ఖ్యాతి వడసిన కీ॥శే॥ డోర్నకల్ బిషప్ తండ్రిగారు వేదనయాగం సామ్యేల్ అజరయ్య తండ్రిగారికి సాటిలేరు. బహుదూర దృష్టి గలవారు. నందికొట్కూరులో ఏ మిషనరీలు నివసింపలేదు. యస్.పి.జి. మిషనరీలు నంద్యాల, గిద్దలూరు, కలసాపాద్, ముత్యాలాపాద్ ఈ నాల్గు స్థలాల్లోయుండి సంఘములు స్థాపించిరి. బిషప్ అజరయ్య తండ్రిగారు నందికొట్కూరును ఒక డీనరీ సెంటర్ చేసిన తరువాత డీనరీ బోర్డింగ్ స్కూల్ స్థాపించిరి. గిద్దలూరు సమీపములోనున్న గోపానిపల్లెలో ఉండిన సేవానాద్ ఆశ్రమం నందికొట్కూరుకు మార్చి ఇద్దరు మిషనరీలు డీకన్లు సిస్టర్ మేరీ కిర్బీ, శ్రీమతి రెవ.పి.జాన్ కరుణమ్మలతో బైబిల్ ట్రైయినింగ్ సెంటర్‌ను స్థాపించిరి. గర్భిణీ స్త్రీల కొరకు ఒక చిన్న ఆస్పత్రి కట్టించి నందికొట్కూరు ఒక ప్రాముఖ్య స్థలంగా! మార్చిరి. గాని అక్కడ ఆలయం లేదు. అందువల్ల ఆజరయ బిషప్ తండ్రిగారు 1942 సంవత్సరము నందికొట్కూరును దర్శించి 1942వ సంవత్సరము డిసెంబర్ నెలలో ఆలయమునకు పునాది వేసిరి. గానీ వారు 1945, జనవరి 1న స్వర్గస్థులయిరి. పునాది ముగించిన గురువులవారు చనిపోయిరి. ఆలయము గోడలు, కిటికీలు పెట్టించిన గురువులవారు, కాంట్రాక్టర్ చనిపోయిరి. యస్.పి.జి., సి.యస్.ఐ. తగవులు చెలరేగినవి. ఆలయం కట్టడం ఆగిపోయింది. పునాది వేసి అప్పటికి పదహారు సంవత్సరాలయింది. అట్టి సమయములో మేము వెళ్ళినాము. అప్పటికి సిస్టర్ మేరి కిర్బీ, సిస్టర్ బటర్ ఫీల్డ్ మిషనెరీలు ఉన్నారు. సిస్టర్ మేరీ జాన్ అమ్మ కేరళ వారలు తెలుగు భాష నేర్చుకొని ఆశ్రమంలో సేవచేస్తూ యుండిరి. వీరికి తోడు స్థానిక సిస్టర్ మరియమ్మ గారు అందరూ ఆలయము ముగింపుచేయుటకు ప్రోత్సహించిరి.

ఏం చేయాలి? ద్రవ్యం అవసరం. చర్చ్ బిల్డింగ్ అకౌంటులో కొంత మాత్రమే అనగా కొన్ని వందలు, జ్ఞాపకం లేదు. ముప్పై రెండు సంవత్సరాలకు ముందు జరిగిన విషయం. ఆరు లేక ఏడు వందల రూపాయలు ఉండినవి. డీనరీ కమిటీలో ఈ విషయం తర్కించి నందికొట్కూరు చర్చ్ బిల్డింగ్ కమిటీని నియమించి విరాళాలు జమ చేయుటకు పూనుకున్నాము. డీనరీ వర్కర్స్ అందరు ఇంతకు ముందే ఒక నెల జీతము ఇచ్చినారు. దేవుని మీద భారం వేసి ఉన్నరాళ్ళతో ఉన్న డబ్బుతో పని ప్రారంభమయింది.

ఒక ముఖ్య విషయం ఏమంటే కర్నూలులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఉండిన మిస్టర్ కాయిల్‌పిల్లే ఒక చక్కటి ఆకర్షణీయమైన ఆలయపు ప్లాన్ వేసి యుండినారు. నాకు కట్టడములు కట్టే విషయములు ఏమియు తెలియక పోయినను ఆ ప్లాన్ ప్రకారము కట్టుటకు కావలసినంత ద్రవ్యం లేనందున ప్లాను మార్చి ఆలయం ముగింపు చేయవచ్చునని పలువురు సలహాలు ఇచ్చినను తయారు చేయబడిన ప్లాన్ ప్రకారమే ఆలయ నిర్మాణమును ముగింపు చేయవలయునని పట్టు కలిగియుంటిని. దేవుని దయవల్ల తూచా తప్పకుండా ప్లాన్ ప్రకారమే ఆలయము నిర్మించబడెను.

ఆలయము ఇనుప గరండాలు వేసి, వాటిపైన ఆస్బెస్టాస్ షీట్లు వేయాలని ప్లాన్‌లో ఉంది. ఆ దినాల్లో కొలత ప్రకారము గరండాలు హైదరాబాద్‌లో మాత్రము దొరకగలవు. గరండాలు తయారుచేయబడినవి. గానీ ఆ దినాల్లో గోవా యుద్ధము ప్రారంభమైనందున రైలు వ్యాగన్‌లు దొరకవు. గరండాలు పట్టే లారీలు ఆ దినాల్లో లేవు. కొన్ని నెలల నుండి తయారైన గరండాలు అట్లే హైదరాబాదులో ఉన్నవి. గరండాలు తీసుకువెళ్ళమని కంపెనీ వారు వ్రాస్తున్నారు. ఏమి చేయాలి? ఐనా దేవుని మీదనే ఆధారపడి

బొంబాయి ప్లేట్ వ్యాగన్ల కొరకు సికింద్రాబాదు రైల్వే ఆఫీసుకు వెళ్ళినాను. రైల్వే ఆఫీసు దగ్గర ఆఫీసర్‌ను చూచుటకు వెళ్ళి యుండినాము. నేను వెళ్ళి ఆఫీసర్ గారికి చీటీ పంపితిని. ఆఫీసర్ లోపలికి రమ్మన్నారు. వారు రోమన్ క్యాథలిక్ క్రిస్టియన్. నన్ను చూచి కూర్చోమని చెప్పి తలకొట్టుకుంటూ "ఫాదర్! నా తల పగిలిపోతుంది. ఈ సమయములో మీరు ఎందుకు వచ్చారు?" అన్నారు. నా పరిస్థితి అంతా సవినయంగా విన్నారు. తరువాత వారు నాతో ఏమన్నారంటే "ఫాదర్! నేను రెండు దినాలు సెలవు మీద వెళ్తున్నాను. మీకు వేగాన్ ఏర్పాటు చేసియుంచుతాను. రేపు వచ్చి మా హెడ్‌క్లర్క్‌ను కలవమన్నారు". హెడ్‌క్లర్క్ అన్ని విషయాలు ఏర్పాటు చేసి వారే తమ లారీలతో స్టేషనుకు పంపిరి. దేవునికి స్తోత్రము.

దేవాలయపు కట్టడము ముగింపు విషయములో అడుగడుగున అభ్యంతరములు ఎదురవుతూనే యుండినవి. గానీ, ప్రభువు హస్తము మాకు తోడుగా ఉండుట వలన వాటన్నిటిని మేము ఎదిరించి జయము పొందినాము. ఇనుప గరండాలు చాలా పెద్దవిగా ఉన్నందున గవర్నమెంటు పెద్దలారీలు తప్ప మామూలు లారీలు అక్కరకు రాలేదు. అప్పుడు కర్నూలు పి.డబ్ల్యూ. అజరయ్య గారు గూటీ నుండి లారీని వారే డ్రైవ్ చేసి నందికొట్కూరుకు తెచ్చిరి.

ఇంతలో మేము సినాడ్ ద్రవ్యసహాయముకొరకు మనవి చేయగా వారు ఇంతకుముందు గరండాల కొరకు పంపిన ద్రవ్యముతో గరండాలు కొని, వాటిని వేసి ఫోటో పంపితే మరికొంత ద్రవ్యము పంపగలమని వ్రాసిరి. గరండాలు మాత్రము వేస్తే గాని బాగుండదు. వాటిపైన ఆస్బెస్టాస్ షీట్స్ కూడా వేసి ఫోటో పంపాలని తలంచితిమి. కానీ కొనుటకు ద్రవ్యము లేదు. కనీసం అరవై ఆస్బెస్టాస్ షీట్స్ కావలసియుండినవి. అందువల్ల నందికొట్కూరుకు కర్నూలు మాత్రమే కాక ఇతర స్థలాల్లో ఉన్న స్నేహితులను ఒక్కొక్క షీట్ ఇవ్వమని అడిగినప్పుడు త్వరలోనే షీట్స్‌కు ద్రవ్యము లభించినది. మరియు గరండాలు పద్నాలుగు అడుగుల ఎత్తుగానున్న గోడలమీద ఎక్కించుట, ఇనుప గరండాలు నిలవబెట్టుటకు పొడగాటి త్రాళ్ళు కట్టుట, ఆలాటి పనుల్లో అనుభవమున్న వారే చేయగలరు. అందరు చేయలేరు. ఏమి చేయాలి? ప్రభువే దారి చూపెను. మేము తిరిగి ఇంజనీరు అజరయ్య గారితో మా సమస్యను తెలుపగా, వారే తమ పరికరములతో పాటు పద్దెనిమిది మంది పనివారిని పిలుచుకొని, వారు లారీలో రాత్రి సుమారు ఏడు గంటలకు కర్నూలు నుండి వచ్చిరి. వారు "ఫాదర్! ఈ రాత్రే గరండాలు ఎత్తవలెను. ఈ పనివారు రేపు ఉదయము డ్యూటీలో ఉండాలి" అన్నారు. అప్పుడే పది గ్యాస్ లైట్స్ తెప్పించినాము. ఒకటిన్నర అడుగుల వెడల్పు, పద్నాలుగు అడుగుల ఎత్తుగానున్న గోడల మీద బరువుగా నున్న గరండాలు ఎత్తుట చిన్న పని కాదు. ఏ కొంచెము పొరబాటయినా, ప్రాణాపాయముతో కూడిన పని. పనివారు గోడలపైన పని చేయుచుండగా, మేము అండ యుండి మనసులలో ప్రార్థించుచుంటిమి. అప్పుడప్పుడు పనివారు క్రిందికి దిగి చేసిన పని చూచుకుంటూ, గురువులమ్మ గారు అందించుచున్న 'టీ' తాగుతూ తిరిగి పైకి వెళ్ళుచుండిరి. సరిగ్గా ఉదయం ఆరు గంటలకు పని అంతా పూర్తి అయింది. అందరము ఆలయములో చేరి దేవునికి స్తోత్రము చెల్లించాము.

ప్రభువు చిత్తమైతే ఆ సంవత్సరము పునరుత్థాన పండుగ ఆలయంలో జరపాలని తలంచి కర్నూలుకు గుడ్ ఫ్రైడేకు ముందటి గురువారం ఆస్‌బెస్టాస్ షీట్లు కొనేటందుకు వెళ్ళాము. షీట్స్ అన్ని దొరికినవి. కానీ, కప్పుపైన నేసే రిడ్జ్ షీట్స్ కొరకు కర్నూలులో ఉన్న అన్ని షాపులు తిరిగినా దొరకలేదు. రాత్రి పది గంటలకు నేను అలంపూరు వెళ్ళి గుడ్‌ఫ్రైడే సాయంకాలము నందికొట్కూరుకు వచ్చే వేళకు షీట్స్ తయారుగా ఉండినవి. ఆ శనివారము ఆలయంలో మరణమును, పాపమును, సాతానును జయించి, పునరుత్థాన దినమున అందరము ఎంతో సంతోషముతో ఆలయములో ఆరాధన జరిపితిమి. దేవునికి స్తోత్రము!

**(సశేషం)**

సీరియల్

# ప్రజాపతి బలియాగం

14

రెవ. జె. లాజరస్, జమ్మలమడుగు

నిశ్చయముగా అతడు అన్యాయమేమియు చేయలేదు. అన్యాయపు తీర్పునొందినవాడై అతడు కొనిపోబడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది. అతడు తన్నుతాను అపరాధ పరిహారార్థ బలిచేయగ అతని సంతానము చూచును. ఏలయనగా మరణము పొందునట్లు అతడు తన ప్రాణమును ధారపోసెను. అతడు తనకు కలిగిన వేదనను చూచి తృప్తి పొందును. నీతిమంతుడుడైన నా సేవకుడు జనుల దోషమును భరించి అనేకులను నిర్దోషులుగా చేయును. బైబిలు **యోషయా 53:5-12.** రక్తము దేహమునకు ప్రాణము. రక్తము దానిలోనున్న ప్రాణమును బట్టి ప్రాయశ్చిత్తము చేయును. (బైబిలు ధర్మ శాస్త్రము లేవి 17:11) క్రీ.పూ. 1490 సంవత్సరములో

**గమనిక :-** సంస్కృతములో మన వేదములోను, పరిశుద్ధ బైబిలులోను ప్రవచింపబడిన ఈ విషయములను చూడగా ఈ క్రింది సత్యములు తేటగా తెలియుచున్నవి.

1. **పాపపరిహారార్థము యజ్ఞము అగత్యము.**
2. **రక్తము చిందింపకుండ పాప క్షమాపణ కలుగదు.**
3. **ప్రజాపతే యజ్ఞము.**
4. **ప్రజాపతి (దేవుడు) తనను తాను యజ్ఞముగా అర్పించుకొని ప్రాయశ్చితము నెరవేర్చెను.**

నిశ్చయముగా అతడు మన రోగములను, మన వ్యసనములను వహించెను. అయినను మొత్తబడిన వానిగాను, దేవుని వల్ల బాధింపబడిన వానిగాను, శ్రమ నొందినవానిగాను మనమతనిని ఎంచితిమి. మన అతిక్రమములనుబట్టి అతను గాయపరచబడెను. మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది. మరణము నొందునట్లు అతడు తన ప్రాణమును ధారపోసెను. **యెషయా 53: 4,5,12.**

**మనుష్య కుమారుడు :-**

**మం॥** అపుత్ర, స్యగతిర్నాస్థి స్వర్గోనైతివచనైవచః (బృహ దారుణ్య కోపనిషత్) కుమారుడు లేని చోగతి లేదు, స్వర్గము కూడా లేదు.

**బైబిలులో-** "కుమారుని ముద్దుపెట్టుకొనుడి, లేని యెడల ఆయన కోపించును. అప్పుడు మీరు త్రోవ తప్పి నశించెదరు. ఆయనను ఆశ్రయించు వారందరూ ధన్యులు. కీర్తన 2:12. క్రీ.పూ. 1000.

**గమనిక :-** 'కు' అనగా పాపము 'మార' అనగా హరించువాడు. వేదములోన బైబిలులోను "కుమారుడు" మాత్రమే మోక్షము చేర్చునని ధృఢముగా తెలుపుచున్నవి. మరియు ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు. ఈయన యందు నేనానదించుచున్నానని యొక శబ్దము ఆకాశము నుండి వచ్చెను. మత్తయి 3:17.

ఇదిగో ప్రకాశామానమైన యొక మేఘము వారిని కమ్ముకొనెను. ఇదిగో ఈయన మా ప్రియ కుమారుడు ఈయన యందు నేనానందించుచున్నాను. ఈయన మాట వినుడి అని యొక శబ్దము ఆ మేఘములో నుండి పుట్టెను. మత్తయి 17:5.

మోక్షము చేర్చు "మనుష్య కుమారుడు" దేవుని కుమారుడే. ఆయన ఒక్కడే పాపములేనివాడు. కావున దేవుని కుమారుడు పాపరహితుడు. తన్నుతాను బలియాగమైనచో

పాపములు పరిహరింపబడునని తెలియుచున్నది. అట్టి యజ్ఞము "మోక్ష మార్గము" రక్తము దానిలో నున్న ప్రాణమును బట్టి ప్రాయశ్చిత్తము చేయును. లేవి 17:11. దేవుడు నీతిమంతుడు, కృపగలవాడు. మానవుడు పాపము చేసి మరణ శిక్షకు లోనైయున్నాడు. నరుడు జన్మపాపము, కర్మ పాపము కలవాడని ఎరుగుదుము. దేవుడు తన కృపను బట్టి పాప ప్రాయశ్చిత్తము చేయవలెను. అట్లు చేయకుండ క్షమించిన యెడల అది నీతి విరుద్దము, న్యాయము తప్పుట, పరిశుద్ధుడును నీతిమంతుడునైన దేవునికి అది తగదు. ఆయన కృప, దయా పూర్వకమైన క్షమాభిక్ష కోరుచున్నది. నీతి న్యాయములొక ప్రక్కను, కృపా కనికరములు మరియొక ప్రక్కను రెండు రైలు పట్టాలవలె సమాంతరముగా పోరాడు చుండగా అవి కలియుట ఎట్లు చేయదగు కర్తవ్యమేమి?

ఇద్దరు అన్నదమ్ములు. అన్న విద్యావంతుడై న్యాయాధికారి అయినాడు. తమ్ముడు విద్యలేని వాడై తుంటరియై అనేక దుష్కార్యములు చేసి పట్టుబడి ఉరిశిక్షకు పాత్రుడైనాడు. అన్న తమ్ముని రక్షించుటకై చెరసాలకు వెళ్ళి తన దుస్తులు తమ్మునికి ధరింపజేసి తమ్ముని దుస్తులు తాను ధరించి తమ్మునికి బదులు తానే ఉరిశిక్ష భరించి తమ్ముని రక్షించెను. దేవుడు మానవుని తన కొరకు సృష్టించుకున్నాడు. తానే మానవునిగా అవతరించి మానవుని రక్షించుటకై తానే బలియైనాడు. ఇట్లు ఉభయ వేదములలో ముందుగా ప్రవచించినట్లు గ్రీకు భాషలో వ్రాయబడిన యేసు జీవిత చరిత్రలో నెరవేరుట కనబడుచున్నది. ఈ నెరవేర్పు చరిత్రాత్మక సత్యము. ఆశ్చర్యము గాని దీనిని కొందరు మాత్రమే అంగీకరించి శిష్యులైరి. ఎందుకనగా శిలువను గూర్చిన వార్త నశించుచున్నవారికి వెఱ్ఱితనము గాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి. 1కొరింథి 1:18 ; మొట్టమొదటి అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి. అపొ.కా. 11:26; దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత (సైతాను) అవిశ్వాసులైన వారి మనో నేత్రములకు గ్రుడ్డి తనము కలుగజేసెను. అంధకారములో నుండి వెలుగు ప్రకాశించును గాక! అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము యేసుక్రీస్తు నందు వెల్లడి పరచుటకు మా హృదయములలో ప్రకాశించెను. కనుక మేము మమ్మును గూర్చి ప్రకటించుకొనుట లేదు గానీ క్రీస్తు యేసును గూర్చి ఆయన ప్రభువనియు మమ్మును గూర్చి యేసు నిమిత్తము మేము మీ పరిచారకులమనియు ప్రకటించుచున్నాము. 2కొరింథి 4:4-6;

యేసు ఇట్లు చెప్పెను - మనుష్యకుమారుడు మనుష్యుల చేతికి అప్పగింపబడబోవుచున్నాడు. వారాయ నను చంపుదురు. మూడవ దినమున ఆయన లేచును. మత్తయి 17:22,23; మరియు ఆయనకు మరణ శిక్ష విధించి, అపహసించుటకును, కొట్టుటకును, శిలువ వేయుటకును అన్యజనులకు అప్పగింతురు. మూడవ దినమున ఆయన లేచును. మత్తయి 20:19; మనుష్య కుమారుడు అనేకులకు ప్రతిగా విమోచన క్రియా ధనముగా తన ప్రాణమిచ్చుటకు వచ్చెను అని యేసు చెప్పెను. మత్తయి 20:28;

ఎవడును నా ప్రాణమును తీసికొనడు. నా అంతట నేనే దాని పెట్టుచున్నాను. దాని పెట్టుటకు నాకు అధికారము కలదు. దాని తిరిగి తీసుకొనుటకు నాకు అధికారము కలదు అని యేసు చెప్పెను. యోహాను 10:18; యేసు ఇష్టపూర్వకముగా శిలువపై రక్తము చిందించి ప్రాణమును అర్పించెను. ఆయన మృత్యుంజయుడై సమాధి నుండి లేచెను. ఇది చారిత్రాత్మక సత్యము.

**(సశేషం)**

# ఏడు పండుగలు

డి. అబ్రహాం శామ్యూల్ శర్మ
రిటైర్డ్ డిప్యూటీ ఛీఫ్ కంట్రోలర్
నిడుబ్రోలు.

| పండుగ | కొనియాడబడుటకు కారణము | దానియొక్క ప్రధానత్వము |
|---|---|---|
| 1. పస్కాపండుగ (1రోజు) లేవీ 23:5 | ఐగుప్తు ప్రథమసంతానాలు మరణించి నప్పుడు ఇశ్రాయేలు ప్రథమ సంతతిని విడిపించి హెబ్రీ ప్రజలను దాసత్వము నుండి విడిపింపజేసెను. | దేవుని విడుదలను గూర్చి ప్రజలకు జ్ఞాపకము చేయుట. |
| 2. పులియని రొట్టెల పండుగ (7రోజులు) లేవి 23:6-8 | ఐగుప్తు నుండి బయలుదేరుట | వెనుకటి – బానిస బ్రతుకు విడిచి వారు ఒక నూతన జీవితములో ప్రవేశించు చున్నారని ప్రజలకు జ్ఞాపకము చేయు చున్నది. |
| 3. ప్రథమ ఫలముల పండుగ (1రోజు) లేవీ 23: 9-14 | యవలకోత కాలారంభము | దేవుడువారి యెడల శ్రద్ధ కలిగి యుండుటను ప్రజలకు జ్ఞాపకము చేయుచున్నది. |
| 4. పెంతుకోస్తు పండుగ (1రోజు) లేవీ 23:15-21 | యవల కోతాంతమును, గోధుమ కోతారంభము. | సమృద్ధియైన కోతల యొక్క సంతోషమును కృతజ్ఞతను బయలు పరచుచున్నది. |
| 5. శృంగధ్వని పండుగ (1రోజు) లేవీ 23:23,25 | పదవ మాసారంభ దినము. | దేవుని పట్ల కలిగిన కృతజ్ఞతయు, సంతోషమును బయలుపరచుట. |
| 6. ప్రాయశ్చిత్తార్థదినము (1రోజు) లేవీ 23:26,32 | దేశములో నుండి ప్రజల పాపమును తుడిచివేయు దినము | దేవునితో కలిగిన ఐక్యత నూతన పరచబడుచున్నది. |
| 7. పర్ణశాలల పండుగ (7రోజులు) లేవీ 23:33-43 | అరణ్యములో పొందిన దేవుని పోషణ, నడిపింపు | దేవునితో కలిగిన నిబంధన, బాధ్యత దేవ పరామర్శలోను నడిపించుటలోను ఇశ్రాయేలీయుల ఆధారస్వభావము. |

**(సమాప్తం)**

# Base camp

After a battle, King David returns to Ziklag, where, days before, he and his soldiers had left their wives, their children and all of their belongings. But while they had been away, the enemy had come and taken everything. They had left Ziklag in ashes.

In this situation, David encourages himself in the Lord and asks the Almighty if he should pursue the enemy and if he will have the victory. God answers in the affirmative and David sets out with 600 men to pursue the enemy army.

But as they come to the brook Besor, 200 of his men are just too tired and worn out to continue. So he leaves them there at the river with everybody 's baggage and these 200 set up base camp.

David continued with 400 men and God granted him a great victory. David was able to recoup everything. Nothing was missing. Now they returned to base camp where some of the front line soldiers spoke up. “These 200 did not risk their lives. They only stayed with the baggage and therefore they will not get the same reward. They can take their wives and children, But no more. All the rest belongs to us.

But David opposed them. He felt that now, after this victory, everybody was going to share equally. The ones who stayed behind, looking after the baggage and the ones on the front line of the battle were going to get equal pay. In fact David wrote it into the law for all Israel that day 1Sam. 30.

That is encouraging, because the Bible says that he who serves a prophet, will get a prophet 's reward. If you pray and support a missionary faithfully on the field, you will get a missionary 's reward. Be encouraged. If God has called you to stay with the baggage you will get the same reward in heaven as the front liners.

Thank you Lord, that you measure with divine measurements. When I stay behind, help me to be faithful in that role, so that in heaven you can reward me justly.




## ఎస్.యం.ఎస్.(వాయిస్/టెక్ట్స్) పరిచర్య



**ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము (టెక్ట్) ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంప గోరినచో**

**9 4 4 0 2 1 7 7 2 6**

**నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు సహకారము అందించుచున్న వారందరికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లించుచున్నాము.

కుర్చీ చెప్పిన చర్చీ కథలు - 6

# స్వవార్తలు - అస్వస్థతలు

ఉదయాస్తమయాల కాలచక్రం తిరుగుతూ ఉండగా మళ్ళీ ఆదివారం రానే వచ్చింది. స్నానాదికాలు, ప్రార్థనా సమయాలు ముగించుకుని కాస్త తీరుబడి చిక్కడంతో న్యూస్ పేపర్ ముందేసుకుని కూర్చున్నాను. "దేవుడమ్మ గోటి వైద్యం బంద్" మకుటంతో వున్న వార్త నన్ను ఆకర్షించింది. క్రీస్తు శక్తితో వ్యాధులు నయం చేస్తానని చెప్పుకుంటూ వేలాది రూపాయలు గడిస్తున్న దేవుడమ్మను ఆమె అనుచర వర్గాన్ని అరెస్టు చేసి ఆశ్రమాన్ని పోలీసులు ధ్వంసం చేశారని ఆ వార్త సారాంశం.

దేవుడమ్మ గురించి ఆలోచనలో పడిపోయాను. ఆమెలో భక్తి, శక్తి ఉన్నాయని నేననను. వాస్తవంగా ఆవిడ దొంగ భక్తురాలే కావొచ్చు. ఇలాంటి వారు ఎందరో ఈ రోజుల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు.

అయితే గమనించదగ్గ విషయం ఏమిటంటే, చేతుల్లోని విభూది ఉండల్ని, తాయెత్తుల్ని, బూడిదను ఖరీదైన భక్తులకు ఉంగరాల్ని, దండల్ని నానా చెత్తా చెదారాన్ని తీసి ఇచ్చే దొంగస్వాముల్ని ఎవ్వరూ ప్రశ్నించలేరు. ఆ ఆశ్రమాల్లో కావలసినంత అవినీతి, వ్యభిచారము, హత్యాకాండ కొనసాగుతూనే ఉంటుంది. లక్షలాది రూపాయల కరెన్సీ నోట్లు బస్తాల్లో బయటపడుతూనే ఉంటాయి.

అయినప్పటికి చిత్రం! ఎవరూ వీరికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వరు. ఇచ్చినా పట్టించుకోరు. ఎంక్వైరీవారే స్వాముల వారికి సాష్టాంగపడుతూ ఉంటారు. నేనా మధ్య రైల్లో ఒక ఊరు వెళ్తూ ఉండగా ఎప్పుడూ లేనంతమంది జనంతో రైలు కిటకిటలాడటం చూశాను. విషయం ఏమిటా అని ఆరా తీస్తే, ఎవరో ఒక దేవీభక్తుడు జరిగింది, జరగబోయేదీ చెబుతున్నారని, శని, ఆది వారాల్లో మాత్రమే దర్శనమిచ్చే ఆ స్వాముల వారిని దర్శించుకుని భవిష్యత్తు తెలుసుకోవడానికి ఆ జనం విరగబడుతున్నారని తెలిసింది.

అదేమిటో గాని ఈ ప్రబుద్ధులంతా జరగబోయేది చెబుతామంటారు, లేదంటే మీకా గండం తప్పింది, ఈ ప్రమాదం తప్పింది అంటారే గాని నిన్న మనకు ఖచ్చితంగా ఏం జరిగిందో చెప్పలేరు. అయినా వారికి కావలసినంత ప్రచారమూ, ఆదరణా సమకూర్చే యంత్రాంగం ఉండనే ఉంది.

ఎటొచ్చీ క్రీస్తు పేర జరిగే కార్యాలే ఈ వ్యవస్థలో ప్రశ్నార్థకాలవుతుంటాయి. అలాగని నేను దేవుడమ్మను సమర్థిస్తున్నారనుకునేరు. దొంగస్వాముల్ని, దొంగ అమ్మల్ని శిక్షించేటపుడు సమధర్మం లేదనేదే నా బాధ. ప్రత్యేకించి ఇలాంటి అవకాశాల్ని ఆసరాగా తీసుకుని క్రైస్తవ్యంపై బురద చల్లేసరికి రంకెలు వేస్తూ, కొన్ని పత్రికలు, సంస్థలు ఎగబడ తాయి. ఇదెంతో బాధాకరం. మార్గం తప్పిన కొందరి చర్యలు ప్రభువు నామానికి ఎంత అవమానాన్ని తెస్తున్నాయి.

ఆలోచిస్తూ......... ఆలోచిస్తూ వుండగా దూరం నుండి చర్చీ గంటలు వినబడి కర్తవ్యం ప్రభోదం చేశాయి. అంతే! న్యూస్ పేపర్ ప్రక్కనే పడేసి వాలు కుర్చీలోంచి లేచాను. సిద్ధపాటు కార్యక్రమాన్ని చకాచకా ముగించుకుని కుటుంబసమేతంగా చర్చీ ప్రాంగణం చేరుకున్నాం. చర్చీ లోనికి అడుగు పెట్టగానే నా చూపులు ఆ చెక్క కుర్చీ వైపు మళ్ళాయి. కుర్చీ ఎప్పటిలాగా నాకు రిజర్వు చేయబడి వుంది. వెళ్ళి కూర్చున్నాను ఆనందంగా!.. అయితే పాపం! కుర్చీ హ్యాండ్‌రెస్ట్ ఒకటి విరిగిపోయింది. ఒక నిముషం గడిచింది.

"గుడ్మార్నింగ్ మిత్రమా! బాగున్నావా" పలుక రించింది కుర్చీ.

"బాగానే ఉన్నాను గాని నీకేమిటి అంగవైకల్యం!" అడిగాను విరిగిన హ్యాండ్‌రెస్టు వైపు చూస్తూ.

"ఏముంది మిత్రమా! తినవద్దన్న పండు తినడం, కూర్చోరాని చోట కూర్చోవడం మనుషులకు మామూలై పోతోంది. కుర్రకారు మరీ చిత్రంగా కూచుంటున్నారు. ఓ

మహానుభావుడి పుణ్యమాని ఇలా అయ్యాను" చెప్పింది కుర్చీ.

ఆ తర్వాత కుర్చీ విశేషాలు అడగటం, నేను ఉదయం చదివిన వార్త గురించి చెప్పటం జరిగిపోయింది.

అంతా విని నిట్టూర్చి "మిత్రమా! ఏమిటో గాని ఈ మధ్య స్వస్థతల వేలంవెర్రి పెరిగిపోతూ ఉంది సుమా! ఆత్మకు అంటిన పాపరోగాన్ని అలా పక్కన పెట్టి శారీరక స్వస్థతల్ని సభల నిర్వాహకులు భారీ ఎత్తున ప్రచారాలు చేసుకోవడం జరుగుతున్నది. సర్వశక్తి మంతుడైన ప్రభువు స్వస్థపరచగల సమర్థుడే! ఆయన పొందిన గాయాల వలన మనకు స్వస్థత కలుగుచున్నది అంటున్నది దైవ గ్రంథం. అయితే ఆయన కృపావరాన్ని వ్యాపారపు సరుకుగా మార్చడం అనైతికం. అందుకే నీకు ఈరోజు ఓ కథ చెబుతా విను" అంది కుర్చీ.

"చెప్పు..చెప్పు! మరి" అడిగాను నవ్వుతూ.

కుర్చీ చెప్పడం మొదలు పెట్టింది.

"ఓ మోస్తరు ఊర్లో అదో ప్రార్థనా మందిరం. ఆ మందిరానికి ఒక ఫాదరు ఉన్నారు. ఓ యాభై అరవై మంది దాకా ఆదివారాల్లో ఆరాధనకు వచ్చేవారు. వ్యాధిగ్రస్తులైన వారు ఫాదరు దగ్గరికి నూనె తెచ్చి ప్రార్థన చేయించు కునేవారు అంతవరకూ బాగానే ఉంది. ఇలా ఉండగా పక్కనే వున్న పల్లె నుండి ఓ రైతు, భార్యను వెంబబెట్టుకుని ప్రార్థనా మందిరానికి వచ్చాడు. తన భార్యకు సుస్తీ చేసిందని ప్రార్థించ మని ఫాదరుని కోరడంతో ఫాదరు గారికి పరమానంద మైంది. క్రీస్తు నెరుగని ఒక అగ్రవర్ణానికి చెందిన వ్యక్తి చూపిన విశ్వాసానికి ముచ్చటేసింది. అతగాడే గనుక ప్రభువును విశ్వసించి వారికి స్వస్థత చేకూరితే అది తనకు హార్థికంగానే కాక, ఆర్థింకంగా కూడా లభిస్తుందని ఆశించాడు ఫాదరు.

ఫాదరు గారు రైతు భార్య కళ్ళవైపు చూసాడు. అవి పచ్చబారి ఉన్నాయి. మణికట్టుపై కన్పించిన మూఢత్వపు పచ్చిపుండు, ముదిరిన కామెర్ల వ్యాధి. ఫాదరుగారు ప్రార్థన చేశారు. అంతేకాదు మందులు ఏవీ వాడవద్దని, మందిరం లోనే వారం రోజులు ఉంచి పొమ్మని కట్టడి చేశారు. అంతేనా! ఆ జబ్బు అపవాది క్రియ అంటూ ఆవిడ జుట్టుపట్టుకుని అలా ఇలా ఊపి "అపవిత్రాత్మా! వెళ్ళిపో" అని గద్దించేవాడు. దానికి తోడు ఉపవాసం ఇలా నాల్గు రోజులు గడిచేసరికి ఒకానొక తెల్లవారుజామున పాపం ఆ ఇల్లాలు చివరి శ్వాస విడిచింది.

ప్రభువు నామానికి ఎంత అవమానం! ఎందుకు చెబుతున్నానంటే స్వస్థత దేవుడిచ్చే వరం అది లభించే తీరాలని పట్టుబట్టడం అర్థరహితం. కొందరు దైవజనులు రోగాలొస్తే అసలు మందులు వేసుకోరాదంటూ చెబుతారు. ఔషధ సేవనం అంటే వీరి దృష్టిలో ప్రభువు పట్ల నమ్మకం లేకపోవడమే. ఇదెంత విడ్డూరం! ఔషధాన్ని ఎవరు కనిపెట్టారు? ఎవరో ఓ శాస్త్రవేత్త. ఆ శాస్త్రవేత్తకు జ్ఞానాన్ని ప్రసాదించెదెవరు? ఆ దేవుడే కదా! ఇటీవలి కాలంలో ఎక్కడ చూచినా స్వస్థత సభలే! స్వస్థత అనే పదాన్ని మినహాయించిన సభలు చాలా అరుదు. స్వస్థత చేకూరాలంటే తొలుత ఆ వ్యక్తి ప్రభువును నమ్మాలి. ఆయన చిత్తానికి విధేయత చూపాలి. ఆ వ్యక్తి స్వస్థత ఆయన సంకల్పంలో ఉండాలి.

చరాచర జగత్తును, అశేష నక్షత్రరాసుల్ని కలుగ జేసిన సర్వాధికారి, మాటతో, స్పర్శతో సమస్తాన్ని చేయగల ప్రభువు, కలోల్ల కడలిపై నడచిన మహిమాన్వితుడు మనిషికి రోగాన్ని కల్గించే సూక్ష్మాతిసూక్ష్మమైన రోగక్రిముల్ని క్షణంలో భస్మీపటలం చేయగలడు. అయితే ఆయన అనంతమైన శక్తిని ఒక ఆకర్షణగా నిలబెట్టి ఏదో చేయాలనుకోడం విచారకరం. విశ్వాస సహితమగు ప్రార్థన రోగిని స్వస్థ పరచును అని బైబిల్ ఘంటాపథంగా చెబుతూ ఉంది. అయితే ఫలానా వారు ప్రార్థిస్తే మాత్రమే స్వస్థత చేకూరు తుందని చెప్పుకోవడం పిచ్చితనము, సాహసమూను.

ప్రభువు ఆరోహణుడై వెళుతూ మనల్ని సర్వలోక మునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించమన్నాడు.

**తరువాయి భాగం 19 వ పేజిలో**

# ఫాదర్ హెయ్యర్ (1793 - 1873)

**(ఆంధ్రలో సేవ 1842 - 1871)**

జిల్లా కలెక్టరు, జిల్లా జడ్జి మొదలగు ఆంగ్ల అధికారులు, వారి భార్యలచే అప్పటికే స్థాపింపచబడి నడిపించబడుచున్న ఇంగ్లీషు, తెలుగు (ఆంగ్లోవర్నాక్యులర్) పాఠశాలను హెయ్యరునకు అప్పగించారు. ఇదియే ఆంధ్ర క్రైస్తవ కళాశాలగా పేరుగాంచింది. దీని నుండి ఆంధ్ర లూథరన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఆంధ్ర క్రిస్టియన్ కాలేజ్ ఆఫ్ లా మొదలగునవి ఉద్భవించినవి. తదుపరి కలెక్టరు బంగళా ఆవరణములో ఆ మొదటి పాఠశాల నిర్వహింప బడినది. అందు ఇంగ్లీషు, గణితము, భూగోళ శాస్త్రము (జాగ్రఫీ) లతో పాటు బైబిలు కూడా బోధింపబడుచుండెను. తరువాత హెయ్యరు మరి మూడు పాఠశాలలను నల్లపాడు, ప్రత్తిపాడు, కొత్తపేటలలో స్థాపించాడు. క్రీ.శ.1842 నవంబరు నెలలో గుంటూరులో ప్రప్రథమ బాలికల పాఠశాలను స్థాపించాడు. శ్రీమతి వాకర్ (జడ్జ్ వాకర్ గారి భార్య) ఆ పాఠశాలను పోషించిరి. హెయ్యరుగారు స్త్రీ అక్షరాస్యతకు పోరాడారు. ఇందులో పదిహేను మంది విద్యార్థులు చేరుట ఆనాటి సాంఘిక పరిస్థితులలో గొప్ప విజయమే. స్త్రీ విద్యావశ్యకతను అనగా "ఇల్లాలి చదువు యింటికి వెలుగు" అను ప్రభోదమును హెయ్యరు ఆనాడే గుర్తించాడు. రెండు నెలలలో ఆరు పాఠశాలలను స్థాపించాడు. "Teach to reach" (విద్యాబోధన ద్వారా వాక్యము ప్రజలకు చేరుట) అను సూత్రము ననుసరించాడు. ప్రజలను విద్యావంతులుగా చేయుట ద్వారా సమాజములో పరిణామమును తీసికొని రావచ్చునని మిషనరీలు ఉద్దేశించారు. హెయ్యరు స్థాపించిన బడులలో సుమారు 150 మంది కలరు. వారికి బోధించుటకై ఏడుగురు ఉపాధ్యాయులు కూడ నియమింపబడిరి. ప్రత్తిపాడులోని పాఠశాలను ఫిలదెల్ఫియాలోని పరి॥యోహాను సంఘస్థులు దత్తత తీసుకున్నారు. ఇక్కడి విద్యార్థులకు ఇంగ్లీషు, తెలుగులోను వాక్యములు నేర్పింపబడేవి. ఆరాధనకు ముందు కీర్తన 115, లూకా 2:8-20, యోహాను 4:21-26. మొదలగు వాక్యములు కంఠత చేయబడి, వల్లింపబడినవి.

హెయ్యరు వచ్చిన మొదటి పని సువార్త ప్రచారం. ఒక వైపున బడులు స్థాపించుచూ, మరియొక వైపున సువార్త ప్రచారము గావించేవాడు. సాధారణముగా ఒక వ్యక్తిని క్రైస్తవునిగా చేయుటకు మిషనరీలకు ఇంచు మించు పది సంవత్సరములు పట్టేది. అయితే హెయ్యరు యొక్క సేవా ఫలితముగ మొదటి సంవత్సరములోనే ఏడుగురు హిందువులు యేసుప్రభువును తమ స్వంత రక్షకునిగా అంగీకరించి బాప్తీస్మము పొందినారు. ఇది ఎన్నో సాంఘిక సమస్యలతో కూడినది. దీనికి హిందువుల నుండి తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతుంది. రెండు క్రైస్తవ వివాహములు కూడా జరిపించాడు. ప్రభురాత్రి భోజన సంస్కారమాచరింపబడేది. ప్రతిరోజు ఉదయం గ్రుడ్డివారికి, అంగ వైకల్యము కలవారికి, వ్యాధిగ్రస్థులకు కొంత ధన సహాయం చేసిన తర్వాతనే హెయ్యరు తన దినచర్యను ప్రారంభించేవాడు. బడులు, గుడులు నిరాటంకముగా సాగిపోవుచున్నవి. "సంఘములు విశ్వాసమందు, స్థిరపడి అను దినము లెక్కకు విస్తరించు చుండెను" (ఆది 16:5).

మొదట ఆశించినంతగా అమెరికా నుండి ఆర్థిక సహాయం అందలేదు. సమస్యలు తీవ్రరూపం దాల్చుతున్నవి. కానీ హెయ్యరులోని ప్రార్థనా పటిమ, దీక్ష మాత్రం తగ్గలేదు. ఏం చేయాలి? గుంటూరులోని ఆంగ్ల అధికారులు విరివిగా విరాళము నందించారు. స్టోక్స్ గారు ఉండనే ఉన్నారు కదా! "వజ్ర సంకల్పముండవలెను గాని కార్యసాధనమునకు కొదువయా" అన్న నానుడి హెయ్యరు ఎడల నెరవేరినది. సువార్త పని, పాఠశాలల పని మాత్రం కుంటుపడలేదు. దేవుని కార్యముల యందు ఆసక్తి గల ఆంగ్ల అధికారులైన స్టోక్స్ గారు 225 డాలర్లు, జిల్లా జడ్జి వాకరుగారు 350 డాలర్లు, మిషనరీ సొసైటీ 127 డాలర్లు సహాయము పంపించారు. మొదటి సంవత్సరపు ఖర్చు 1585 డాలర్లు

హయ్యరుకు పంపించిన సినడు వారు ఆయనకు చెల్లించవలసిన జీతము 5,500 డాల్లర్లు చెల్లించలేక పోయినారు. ఆ మొత్తమును వదలుకొనుటకు హయ్యరు సిద్ధపడినట్లు సొసైటీ వారికి తీవ్ర పదజాలముతో ఉత్తరము వ్రాశాడు. సేవ జరుగుచున్నందులకు సంతోషించారు. కాని సొసైటీ వారు చేయవలసిన సహాయము చేయలేకపోవుట వలననే ఈ విపరీత పరిణామము సంభవించినది. దేవుడు ఆయన కార్యమును జరిగించుకుంటాడు. ఇంతలో రెండు సంవత్సరాల (1842-1844) సేవ దిగ్విజయముగా ముగిసింది.

మిషనరీ వాల్టర్ గన్ గారిని గురించి తెలుసు కుందాము. అమెరికా నుండి ఆశించినంతగా ధన సహాయము రాకపోయినను హయ్యరు గారి సేవ మాత్రము విరివిగా సాగుతూనే ఉంది. ఇంచుమించు 10 సంవత్సరాలు పనిచేసినా ఒక్కరినైనా క్రీస్తులోనికి నడిపించి, బాప్తీస్మ మిప్పించుట చాలామంది మిషనరీలకు సాధ్యము కాని ఆ రోజులలో హయ్యరుగారు ఒక్కరే శ్రమిస్తూ, దూరమనక, భారమనక, తిరుగుచు దేవుని ప్రేమను, రక్షణ కార్యక్రమ మును బోధించుచున్నందున ప్రభువు కూడా ఆయన సేవను ఆశీర్వదించినందు వలన ఒక్క సంవత్సరములోనే ఏడుగురు హిందువులు క్రైస్తవులు అయినారంటే సామాన్య విషయమా! ప్రభువునందు ఆయన ప్రయాసము వ్యర్థము కాలేదు. అహర్నిశలు శ్రమిస్తూ సేవచేయుచున్న హయ్యరునకు తోడుగా పరిచర్య చేయుటకు పెన్సిల్వేనియా జనరల్ సినడువారు వాస్టరుగన్ దొరగారిని గుంటూరు పంపించిరి. ఆంధ్రలో సువార్త సేవకు ఎదురైన దుర్భర ఆర్థిక పరిస్థితులను గన్ గారు పెన్సిల్వేనియా రాష్ట్రములోని అనేక దేవాలయము లలో ప్రసంగించి, సువార్త ప్రచారములో వారు కూడా భాగస్వాములు కావలయునని సుమారు 45 సంఘములలో బోధించి వారిని ఉత్తేజ పరచిరి. "వెళ్ళు లేక పంపించు" అనే పిలుపునకు అనేకులు అనుకూలముగా స్పంధించి విరివిగా ధన సహాయము చేసిరి. కొందరైతే గన్ గారు ఇండియాలో తమ డబ్బుతో వ్యాపారము చేయుచున్నాడని పరిహసించిరి. దానికి తీవ్రముగా స్పంధించిన గన్ గారు వారికి ఈ విధముగా జవాబు చెప్పిరి. "మీరు డబ్బు మాత్రమే ఇస్తున్నారు. మేమైతే ప్రాణాలనే క్రీస్తు కొరకు సమర్పించు చున్నాము, ఫణంగా ఒడ్డుచున్నాము" ఈ మాటలు ఆత్మావేశముతో కూడిన ప్రవచనమై యున్నవి.

హయ్యరుగారి తర్వాత ఆంధ్రదేశము (గుంటూరు) నకు వచ్చిన రెండవ లూథరన్ మిషనరీ వాల్టర్ గన్ గారు ఈయన న్యూయార్కు రాష్ట్రములోని ప్కోహరీ గ్రామములో 1815లో జన్మించాడు. మిషనరీ కావలయునను కాంక్ష కల గన్ వేదాంత విద్య నభ్యసించాడు. గెట్టిస్ బర్గ్ సెమినరీ నుండి 1843లో వేదాంత విద్యయందు పట్టభద్రుడైనాడు. హార్ట్విక్ సినడు ఆయనకు ఫాదరుగా పట్టము కట్టబెట్టినది. తదుపరి లోరేనా పుట్స్‌ను వివాహమాడి ఆమెతో కలసి వేసవి కాలములో పెన్సిల్వేనియా, న్యూజెర్సీ, మేరీ లాండ్ లలో సువార్త ప్రచారము చేశాడు. 44 దేవాలయములలో 56 ప్రసంగములు చేసి, సేవ కొరకు డబ్బును కూడబెట్టాడు. ఆ విషయములోనే కొందరు ఆయనను అపహసించినారు. వాటిని లెక్కచేయక నవంబరు 18, 1843లో బోస్టన్ రేవు నుండి గన్ దంపతులు గుంటూరు బయలుదేరారు. ఏడు నెలల తర్వాత జూన్ 18, 1844న గుంటూరు చేరారు. సువార్తను ప్రకటించుటకు ఎంత సుదీర్ఘ ప్రయాణము చేశారో ఆలోచించండి. సువార్తను చాటించక పోతే నాకు శ్రమ (1కొరింథి. 9:16) అని భావించుకున్నారు. ఈ దినాలలో ఎంత మంది సువార్త ప్రచారమునకు సాహసిస్తున్నారు? ఆయన మచిలీపట్టణము రాగానే కలెక్టరు స్టోక్స్ గారు వారిని గుంటూరు తీసికొని వచ్చుటకు ఒక పల్లకి, ఒక ఎద్దుల బండిని మచిలీపట్టణం పంపించారు. గన్‌గారి రాక తిమోతి, పౌలును కలుసుకొన్నట్లున్నది. హయ్యర్ గారు తన జత పనివాడైన తిమోతి (గన్) రాగానే ఆనందభరితుడై ఆయనతో కరచాలనము చేసి, ప్రేమ పూర్వకముగా అక్కున చేర్చు కున్నాడు. "సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు, ఎంత మనోహరము" (కీర్తన 133) గన్ దంపతుల రాక అమెరికాలోని సంఘము యొక్క ఐక్యతకు అద్దం పట్టినది.

**(సశేషం)**

# పాఠకులకు శుభవార్త

హన్నాకృప మాసపత్రిక వెబ్‌సైట్ ప్రారంభించబడినది

## www.hannakrupa.net

ద్వారా ప్రతినెలా మీరు మ్యాగజైన్ ఇంటర్‌నెట్ ద్వారా చదువుకోవచ్చు, డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పాత సంచికలు కూడా ఈ వెబ్‌సైట్‌నందు పొందుపరచబడినవి. కొడవటికంటిగారి రచనల సమాచారము, వాటి వెల ఈ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకొనవచ్చును.

## www.blm.org.in ద్వారా

ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెలుగు బైబిలు చదువుకొనవచ్చును. మీ బంధువులు, స్నేహితులకు తెలియజేయండి


**మీ జీవితానికో అద్భుతం అవసరమా?**

అలాగైతే గుంటూరు, కన్నావారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు జరిగే**

ప్రజలందరికీ **సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.

అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు (9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన సజీవులైన)

**బిషప్ డా॥ శాంతవర్ధన్ గారు**

ప్రతిఒక్కరికి ప్రత్యేక ...శమిచ్చి ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ, ప్రభోధబుక్‌సెంటర్, C.S.i ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.

ప్రతి సోమవారం ఉదయం **గం. 6-30 ని.లకు "అద్భుతఘడియ"T.V** కార్యక్రమం '**శుభవార్త**' **T.V** ఛానల్లో వెలువడును.

అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536,సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.

Web:www.goodnewsmessengers.org.in

**FOR FREE CORRESPONDENCE COURSES WRITE TODAY**

ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318, GUNTUR-522004 (CELL:9959952838)

Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**

(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)

ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.


మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318, గుంటూరు-522004 (ఫోన్:9959952838)

**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**

**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ-520010
(ఫోన్:9849819094)

**For your**
**VIDEO & AUDIO NEEDS VISIT**
**JAKIE DIGITALS, VIJAYAWADA-520010**

## క్విజ్ సెప్టెంబరు నెల ప్రశ్నలు 66

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే
ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**119 కీర్తన 22వ భాగముగా ఉన్నది. ఒక్కొక్క భాగము హీబ్రూ బాషలోని 22 అక్షరము విభాగింపబడి యున్నది.**

**1. ఎవరెవరి కన్నులు యెహోవా వైపు చూచుచున్నవి?**

**2. గడ్డి పెరుగు స్థలము ఇదా?**

### ఈ నెల పోషకులు :

| | | |
|---|---|---|
| శ్రీమతి ఉమాకుమారి లక్ష్మణరావు | త్రివేంద్రం | 2000 |
| రెవ. వింజమూరి విజయకుమార్ | బొబ్బిలి | 2000 |
| శ్రీ పంతగాని గ్రేషియస్ | ఏలూరు | 2000 |
| బిషప్.డా॥ఎమ్.ఎస్.శాంతవర్ధన్ | గుంటూరు | 1000 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | వరంగల్ | 1000 |
| డా॥ పిక్కిలి హుస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| శ్రీ జడ్.సి. దేవదానం | కర్నూలు | 1000 |
| శ్రీమతి ఆని మేరి | హైదరాబాదు | 1000 |
| శ్రీ కె. సామ్యేలు | బెంగులూరు | 1000 |
| రెవ. శ్రీమతి రత్నకుమారి | ఒంగోలు | 1000 |
| శ్రీ సి.ఎ. హ్యారి బెన్నిసన్ | బెంగుళూరు | 1000 |
| శ్రీమతి ప్రభుకుమారి శ్యామ్‌సన్ | ఒంగోలు | 1000 |
| బ్రదర్ స్టాలిన్ | కావలి | 700 |
| శ్రీమతి మల్లీశ్వరి కృష్ణమూర్తి | అప్పిగట్ల | 700 |
| శ్రీమతి కమలమ్మ | పుల్లివెందుల | 600 |
| రెవ. కె.యం. జాన్ | జనగామ్ | 500 |
| శ్రీమతి కట్టా నాగేశ్వరి | హైదరాబాదు | 500 |
| అపో॥ ఎబినేజర్ | హైదరాబాదు | 500 |
| శ్రీమతి పద్మా డానియేలు | హైదరాబాదు | 500 |
| సహోదరి ప్రసన్న భారతి | ఒంగోలు | 800 |
| శ్రీమతి జయమ్మ | కావలి | 500 |
| శ్రీమతి రత్నకుమారి ప్రభుదాసు | దుగ్గిరాల | 500 |
| పాస్టర్ ఆశీర్వాదం | ఎడుగుండ్లపాడు | 500 |
| శ్రీమతి విజయమ్మ దేవకుమార్ | సూళ్ళూరుపేట | 500 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 500 |

**ఆగస్టు నెల ప్రశ్నలకు జవాబులు:**

**1. 119వ కీర్తన మొత్తం బైబిలు యొక్క భావ సారాంశ వచన మేది?**

**జవాబు** : "ఈ వాక్య సారాంశము సత్యము"

**కీర్తనలు 119 : 160.**

నర్సరావుపేట అన్నమ్మ డానియేలుగారు వ్రాశారు.

**2. ప్రతి వచనము దేవుని వాక్యము. ధర్మశాస్త్రము, కట్టడ, ఆజ్ఞ, ఉపదేశము, తీర్పు అనే మాటలు ఖచ్చితముగా ఉన్నవి. అవి సరియేనా?**

**జవాబు** : మేలు కొరకు నీ సేవకునికి పూటపడుము. గర్విష్ఠులు నన్ను బాధింపక యుందురు గాక..!

**కీర్తనలు 119 : 122**

ఈ వచనములు వాక్యము, శాసనము, ఆజ్ఞ, కట్టడ. అవి ఉదహరించబడలేదు.

పాఠకులు పై వచనములను ధ్యానించి, గమనిస్తారని ఆశించాము.

**జవాబులు వ్రాసిన వారు :**

**శ్రీమతి జి. అన్నమ్మడానియేలు (నరసారావుపేట)**
**శ్రీమతి శాంతాగ్రేస్ (మచిలీపట్నం)**
**శ్రీ పాల్వాయ్ ధర్మేష్ (వరంగల్)**
**టి. క్రిష్టియానమ్మ (నందికొట్కూరు)**
**శ్రీమతి బి.ఎ. లాజరస్ (నరసారావు పేట)**
**శ్రీమతి బత్తుల ఆనీమేరి (హైదరాబాదు)**
**శ్రీమతి సి.హెచ్. సంపూర్ణ సాల్మన్ (నరసారావు పేట)**

| | | |
|---|---|---|
| శ్రీమతి విజయమ్మ | ఒంగోలు | 500 |
| రెవ. శ్యామ్‌సన్ | ఒంగోలు | 500 |
| రెవ. డేవిడ్ నీలకాంత్ | నెల్లూరు | 500 |
| శ్రీ శామ్యేల్ విల్సన్ | నెల్లూరు | 500 |
| శ్రీ అబ్రహాము శర్మ | నిడుబ్రోలు | 500 |
| రెవ. థియోఫిలాస్ | పుల్లివెందుల | 200 |
| శ్రీమతి యమ్. చంద్రకళ బోయేజు | ఒంగోలు | 200 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| దాసరి పురుషోత్తం | ఒంగోలు | 200 |

పెద్ద కథ

# విశ్వాసంలో మరో మెట్టు 11

అసలు ఈ పుస్తకంకంటే ముందు ప్రింటు కావాలసింది "తిమోతి". ఆ పుస్తకము "నిత్యజీవజలము"లో సీరియల్‌గా వస్తున్నది. ఆ సీరియల్ చదివి, ఒక సహోదరి సరళ 1500 రూపాయలు పంపించినది. మరియొక సహోదరుడు 2500 ప్రింటింగ్ కొరకు పంపించాడు. అలా వందలలో పుస్తకం ప్రింటు కాదు. దేవుని చిత్తమయి "నా చిత్తనుసారుడు" వలె "తిమోతి" కూడా ప్రింటు అవుతుంది. ఈ సంగతులు మీకు చెప్తున్నది మీ సహాయము కోరి కాదు. సందర్భము వచ్చినది కనుక చెపుతున్నాను కానీ, మీ ఎవరి సహాయము అర్థించి కాదని మనవి. అని క్రిందకు దిగి వచ్చాడు సామ్యేలు. మీటింగ్ భోజనాలు అయిపోయిన తర్వాత సామ్యేలు హోటల్ బయటకి వస్తే బొకినాల ఇశ్రాయేలుగారు వచ్చి కలిశారు. "సార్! మిమ్మును గురించి నేను ఏదో విచారించాను. కాని మీ సాక్ష్యము వినిన తర్వాత మీతో మాట్లాడాలనుకున్నాను. నా దగ్గర పదిహేను వేల రూపాయలు ఉన్నాయి. మీరు ఆ డబ్బులతో తిమోతి పుస్తకాన్ని ప్రింటు చేయించండి" అన్నారు. "అయ్యా! నా దగ్గర డబ్బులు ఉంటే వేరే దానికి ఖర్చు అవ్వవచ్చును. కనుక దయవుంచి గ్రేస్ గ్రాఫిక్స్ శ్యాంబాబుగారికి పంపించండి" అన్నారు శామ్యేలు.

బొకినాల ఇశ్రాయేలుగారు నందమూరి తారక రామారావుగారి హెల్తు సర్వీస్‌లో విజయవాడలో అడ్మిని స్ట్రేటర్‌గా పనిచేస్తున్నారు. సామ్యేలు ఆఖరి కుమార్తె జయశీలిని పి.సి.ఎ.థెరపీ అనంతపురంలో చదివేటప్పుడు అనేక సందర్భాలలో ఇశ్రాయేలుగారు సహాయమందించారు.

▪ ▪ ▪

1957లో సామ్యేలు యస్.యస్.యల్.సి. ఏ.బి.యం. హైస్కూల్‌లో చదివాడు. సామ్యేలు ఏవరేజి విద్యార్థి. కాని యస్.యస్.యల్.సి.లో తెలివైన విద్యార్థుల సహవాసం దొరికింది. అందువలన మంచి మార్కులు వస్తుండేవి. ఆ స్నేహితులలో రాళ్ళపల్లి అనంత పద్మనాభ శాస్త్రి ముఖ్యుడు. సామ్యేలు ఇంటికి చేరువలో ఉన్న ధారావరి వీధిలో నివశించేవాడు. 55 సంవత్సరాల వయస్సున్న తల్లి మాత్రమే ఆ ఇంటిలో నివశించేవారు. భర్తను పోగొట్టుకొనిన స్త్రీ తల వెంట్రుకలు తీసివేస్తారు. ఒంగోలులో నాటి రోజుల్లో చివుకుల వారి వీధి – ధారావారి వీధిలోనికి క్రైస్తవుల ప్రవేశం నిషిద్ధం అనిపించేది.

శాస్త్రి తల్లిగారు సామ్యేలును కూడా తన కుమారుని వలె ప్రేమించేది. కాని ఆ వీధిలో నడిచేవారిలో సామ్యేలు ఒక్కడే వేరే కులమువాడు. పండుగలకు సామ్యేలుకు ఏదైనా పెట్టాలని ఆమె ఆశపడేది. ఇంటి ప్రక్క సందులో గుండా దొడ్డి వైపునకు పిలిచి పిండివంటలు పెట్టి సామ్యేలు వెళ్ళిన తర్వాత నీళ్ళుచల్లి శుద్ధి చేసేది. యస్.యస్.యల్.సి. పూర్తయిన తర్వాత శాస్త్రి ఇంజనీరింగ్ చదవటానికి విశాఖ వెళ్ళాడు. వివాహమయిన తర్వాత విశాఖ స్టీలు ప్లాంట్‌లో ఇంజనీరుగా పనిచేస్తున్నట్లుగా శాస్త్రిని గురించి సామ్యేలు విన్నాడు.

▪ ▪ ▪

1974లో తండ్రితో విభేదించి వెళ్ళిపోయిన నాడే సామ్యేలుకు అతని స్నేహితులందరు దూరమయ్యారు. ఒక్క స్నేహితుడు కూడ లేకుండా ఏకాకిగానే జీవించనారంభించి అందుకు అలవాటు పడిపోయాడు. 2001 నాటికి పూర్తిగా రచనలలోను ప్రభువుతో నడవటం మొదలుపెట్టాడు.

2001 ఫిబ్రవరి 8న ఉదయం శాస్త్రి సామ్యేలు దగ్గరకు వచ్చాడు. కాని దశబ్దాల తర్వాత ఇద్దరు స్నేహితులు తెల్లని వెంట్రుకలతో కలుసుకొన్నారు.

మొదటినుండి సామ్యేలు స్నేహితప్రియుడు. అన్నిరకముల స్నేహితులు ఉన్నారు. చాలా కార్లు, చేతినిండా డబ్బుతో చక్కగా కార్లలో తిరిగే సామ్యేలు దగ్గర లబ్ధిపొందిన వారంతా ఇప్పుడు చూడటానికి కూడా కనబడటంలేదు. అటువంటి సమయంలో సామ్యేలును వెతుక్కుంటూ వచ్చిన శాస్త్రిని చూసి సామ్యేలు మరోజన్మ ఎత్తినట్లుగా భావించాడు.

ఇరవై సంవత్సరాల క్రితం సామ్యేలును కలిసినప్పుడు ఓ రకమైన వాసన వస్తుండినది. ఇప్పటికి అది ఇంకా ఎక్కువ అయియుండవచ్చును అనుకుంటూ సామ్యేలు దగ్గరకు వచ్చిన శాస్త్రికి మరో రీతిలో కనిపించిన సామ్యేలును చూసి చాలా సంతోషించాడు.

తనను ప్రేమించే స్నేహితులు ఒక్కడయినా లోకములో ఉన్నారన్న ఆదరణ, అది వర్ణించలేనిది. తర్వాత తన తాతలనాటి ఇంటి స్థానంలో క్రొత్త ఇల్లు కట్టుకొని శాస్త్రి జీవిస్తున్నాడు.

▪ ▪ ▪

తరువాత సగములో ఆపిన "తిమోతి" పుస్తకము పూర్తిచేయుట ద్వారా అపోస్తులుడైన పౌలు జీవతం నవలా రూపకం పూర్తి అయింది.

ఓ రోజు సాయంకాలం తన ఆఫీసు బయట కూర్చిలో కూర్చుని ఉన్న సామ్యేలు ఎదురుగా ఓ యౌవ్వనస్తుడు కిషోరు, మోటారు సైకిలు ఆపి "నతనయేలు గారు ఉన్నారా?" అని అడిగాడు. "లేదయ్యా, ఏమి పని" అన్నాడు సామ్యేలు. "ప్రతి ఆదివారం మీ అబ్బాయి నతనయేలు ప్రార్థన కొండమీద తన చర్చి ఆరాధనలో వాక్యము చెబుతుంటే కొండక్రింద మా ఇంటి వద్దకు స్పష్టముగ వినబడుతుంది. గత ఆదివారం వాక్యము వినరాలేదు. అందువలన అడిగాను" అన్నాడు.

కిషోరు వెళ్ళిపోయిన తర్వాత సామ్యేలు ఆలోచించాడు. మధ్యాహ్నం వేళ కొండమీద వాక్యము చెపుతుంటే కొండ క్రింద ఇండ్లలో వాళ్ళు వింటుంటే తెల్లవారు జామున 5 గంటలకు కొండమీద వాక్యము చెబితే ఒంగోలు అంతా వినబడుతుంది కదా! అని ఆలోచించాడు.

1853 డిసెంబర్ 31 ఒంగోలు కొండమీద లేమన్ జులెట్ దొర తన భార్యతో కలసి రాత్రంతా ప్రార్థించిన చోట ప్రార్థనకై స్థలము ప్రత్యేకమయినది. ఆ స్థలము ప్రక్కనే అనంతశెట్టి అనే అన్యురాలు 1960లో యేసుప్రభువును అంగీకరించి తన కొరకు ఓ ఇల్లు కట్టుకొనినది. తన ఇంటిపైన అంతస్థును ఆరాధానాస్థలముగా మార్చి ఆదివారం ఆరాధన జరిపిస్తున్నది. ఆ స్థలము ఒంగోలు పట్టణము మొత్తానికి ఎతైన స్థలము - అక్కడ ఓ మైకు కాడా అమర్చబడియున్నది. సామ్యేలు చిన్నకుమారుడు నతనయేలు అక్కడ ఆ మందిరములో ఆదివారం ఆరాధన జరిపిస్తున్నాడు.

సామ్యేలు ఓ తెల్లవారుజామున నాలుగు గంటలకు తన చిన్నకుమారుని తీసుకొని సైకిల్ మీద రెండు కీలోమీటర్లు వచ్చి అక్కడ నుండి అరకీలోమీటరు నడుస్తూ కొండ ఎక్కి ఆరాధన స్థలమునకు చేరేటప్పటికి 4:30 గంటలయింది. ఆ మందిరములో వారిద్దరు కూర్చుని ఉన్నారు. ఈ మందిరమును ఆనుకొని "శ్రీగిరి" అనబడే హిందూదేవాలయము ఈ మధ్యకాలములో దాదాపు 30 సం॥ క్రితం నిర్మించబడినది.

సరిగ్గా ఉదయం 5:15 నిమిషాలకు "శ్రీగిరి" శిఖరమునుండి మైకులో సుప్రభాత సంగీతము ప్రారంభ మయినది. సామ్యేలు క్రిందకు దిగివచ్చి, మరునాడు ఉదయం ఒంటరిగా 4 గంటలకు తన ఇంటి వద్ద బయలుదేరాడు. కీలోమీటరు రాగానే ఓ తెల్లకుక్క సామ్యేలు వెంట అరుస్తూ పది అడుగులు వెంబడించింది. తర్వాత అరకీలోమీటరు దూరంలో మరో కుక్క అరుస్తూ కొంతదూరం వెంబడించింది. కొండ క్రిందనుండి పైకి సైకిలు నెట్టుకుంటూ మొదటి మలుపులో మరో తెల్లకుక్క సామ్యేలు వెంటబడింది. (ఈ మూడు కుక్కలు మూడు సంవత్సరములు ప్రతిరోజు సామ్యేలు వెంటపడేవి. ఈ మూడు చోట్లకి సమీపించినప్పుడల్లా సామ్యేలు గుండె కొంచెం వేగంగా కొట్టుకొనేది.)

ప్రతి ఉదయం 4:45కి కొండమీద మందిరములో రెండు పాటలు పాడి వాక్యము చెప్పి 5:15 నిమిషాలకు ముగించేవాడు. ప్రతిరోజు ఈ కార్యక్రమము మూడు సంవత్సరాలు సాగింది.

ఉదయం 5:15 నిమిషాలకు కొండమీద నుండి బయలుదేరి ఒంగోలుకు ఉత్తరంగా ఉండిన మద్దులూరి బోయెజ్‌గారి స్వంత చర్చి మూడవ అంతస్థులో ఆరున్నర వరకు వాక్యము చెప్పేవాడు. అంతా సైకిల్ ప్రయాణమే! దారిలో ఎన్ని కుక్కలు వెంటపడినా ఒక్కసారి కూడా కరవలేదు.

**(సశేషం)**

సాక్ష్యము

# ఎస్తేరు నా కెంతో ఆదర్శంగా ఉండేది

శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్

దేవుని నామానికి స్తోత్రములు! నా ఉద్యోగ జీవితంలో నేను అనేకమైన అణిచివేతకు, నిర్లక్ష్యానికి గురి అగుచుండేదాన్ని. అలాంటి సమయంలో "నా జీవితం ఎస్తేరు గ్రంథముచే చాలా ప్రభావితం" చెందినది.

ఎస్తేరు గ్రంథములో మొర్దెకై, ఎస్తేరు నాకెంతో ఆదర్శంగా ఉండేది. నేను రికార్డు అసిస్టెంట్. కార్యాలయములో కొంచెం గౌరవం ఉంటుంది. కానీ చాలా నిర్లక్ష్యంగా ఉండేది. నాకు రికార్డు అసిస్టెంట్ యూనియన్‌కి నేను డబ్బు ఎప్పుడు కట్టలేదు. ఎందుకంటే ఏదైన సమస్య వస్తే యూనియన్ వైపు నా దృష్టిమళ్ళకుండా ఉండాలని నేను అందులో చేరలేదు. అందుకని నా గురించి అడిగేవాడే లేదు. అందుకని నేను చేస్తున స్కూల్‌లో ఇదివరకు ఒక్కసారి కూడ ఇ.యల్‌సి. అనగా! ఇవి డబ్బు దాచుకోవచ్చు సంవత్స రానికి 24 ఇ.యల్‌సి. ఇస్తారు. అదనంగా ఉంటాయి. మొత్తం 30 ఇ.యల్‌సి. సంవత్సరానికి ఒక్క జీతం ఎక్కువ పొందే అవకాశం ఉంది. కాని నా కంటే ఎక్కువ కౌంటర్‌లో ఉన్న వాళ్ళు తీసుకునే వాళ్ళు. నేను వేరే ఏ ఆఫీస్‌లో బదిలీ చేయించుకుందామనుకున్నా, దేవుడు ఈ పాఠశాలలో పిల్లల మధ్య నన్నెందుకు ఉంచాడో అని నేను దేవునికి లోబడేదాన్ని. నేను సండేస్కూల్ టీచర్‌గా కూడ పని చేస్తుంటాను. నా సండేస్కూల్‌కి వచ్చే పిల్లలలో అనేకులు ఆ పాఠశాలకు వస్తారు. నా దర్శనములో కూడ నేను పని చేసే పాఠశాలనే దేవుడు చూపించారు. నాకు స్కూల్‌లో సిలువ శ్రమ ఉండదని చూపించాడు. అందుకని నేను భయపడక ప్రభువు వైపు చూస్తున్నాను. నా జీతంలో దేవుని ఆశీర్వాదాన్ని అడిగాను. కీర్తన 37:16లో నీతిమంతునికి కలిగినది కొంచెమైనను బహుమంది భక్తిహీనుల సమృద్ధి కంటే శ్రేష్టలు అని ఉంది. నిజమే దేవుని ఆశీర్వాదాన్ని నేను అనుభవిస్తున్నాను. ఐదు రొట్టెలు రెండు చిన్న చేపలు ఇష్టమగుమట్టుకి వడ్డించారు. మన దగ్గర ఏది కొంచెం ఉంటే అదే బాగా సమృద్ధి నివ్వగల దేవుని వైపే నా దృష్టి.

ప్రభుత్వ ఉద్యోగస్తులలో కూడ పక్షపాత వైఖరి చాలా మందికి 010 జి.వో. ప్రకారం జీతాలు ఇచ్చారు. కాని రికార్డు అసిస్టెంట్స్‌కి అటెండర్లకు 010 S.T.O నుండి జీతాలు ఇచ్చే అవకాశం మాకు ఇవ్వలేదు. మాకు జీతాలు రావాలంటే 12వ తేది, లేదంటే 20వ తేది వరకు వేచి చూడవలసిందే. ఇలాంటి పరిస్థితులలో రికార్డు అసిస్టెంట్ అటెండర్ N .G.O'S స్ట్రైక్ చేశారు. వై.యస్. ముఖ్యమంత్రి ఒప్పుకున్నారు. వారు స్ట్రైక్ చేస్తున్నప్పుడు నేను ప్రార్థించాను. కన్నీటి ప్రార్ధనతో గొజాడాను. ఈ జి.వో. విడుదలైతే 500 కృతాజ్ఞతా కానుక వేస్తాను అనుకున్నా. కాని లేటు అవుతుంది. నాకు మా రికార్డు అసిస్టెంట్, అటెండర్‌ల పక్షంగా ప్రార్థించుటకు ఎస్తేరు జీవితం ప్రభావితం చేసింది. ఆమె తన ప్రజల పక్షంగా తను ఒక రాణి అయిన తగ్గించుకొని ప్రార్థించి ధైర్యంగా రాజు దగ్గరకు వెళ్ళి తన వారిని కాపాడుకున్నది.

మరి మన రాజు యేసయ్య దగ్గరకు ఈ విషయాన్ని నేను ఎందుకు తీసుకుని వెళ్ళకూడదు, నేను నా వారి పక్షంగా మొర్రపెడతాను, అని నిర్ణయించుకొని ప్రార్థించాను. దేవునికి స్తోత్రం జి.వో. విడుదల అయ్యింది. మార్చి 2010 నుండి యస్.టి.ఓ. ద్వారా జీతాలు తీసు కుంటున్నాము. పి.ఆర్.సి. చేసుకోమని కూడ అవకాశం ఇచ్చారు. మనం పరలోకంలో ఏది విప్పుతామో అది భూమి మీద విప్పబడుతుంది. హల్లెలూయా! దేవుడు మన ప్రార్థన ఎల్లప్పుడు ఆలకిస్తున్నాడు.

దేవుడు తన పిల్లల్ని తలగా ఉంచుతాడు కాని తోకగా ఉంచడు. నేను మా స్కూల్‌లో ఉన్నా, లేనట్లే! ఒక క్రైస్తవురాలిగా నన్ను నిందిస్తున్నారు. దానిని బట్టి నేను గర్విస్తున్నాను. నా డ్యూటిలో నేను, నా ప్రభువు కలసి పనిచేస్తున్న ఫీలింగ్ నాకు ఉంటుంది. దేవునికి వందనాలు!

**(సమాప్తం)**

# పాఠకుల వేదిక

**డా॥ కె. సామ్యూల్ రాజేంద్ర గారికి,**

మీ ఆధ్యాత్మిక మాసపత్రిక యందు ప్రచురితమైన " అల్ఫా ఓమెగ " వ్యాసము చదువుచున్నప్పుడు మా చిన్నతనంలో తెలుగు బాప్టిస్టు సంస్థల ఔనత్యము కన్నులకు కట్టినట్లుగా నుండి, ఆ తీపి జ్ఞాపకాలు హృదయాన్ని తాకి కండ్లు చెమ్మగిల్లాయి. ఆ విషయాల్ని వివరించిన శ్రీ బి.ఎ . విజయంగారిని అభినందిస్తున్నాను. ప్రచురించిన మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

బేస్తవారిపేటలో వలె తెలుగు బాపిస్టు పొలముల వోని అనేక చారిత్రాత్మిక సంస్థలు వాటి ద్వారా జరిగిన సేవను గురించి కూడా మీ పత్రికలో ప్రచురించి ఆ శోభను తెలియని ఈ తరము వారు తెలిసికొని నేటి సంఘముల దుస్థితినుండి సంస్థను సంస్కరించుకొనుటకు దోహదపడుదురని ఆశించు చున్నాను.

వందనములతో

**రావూరి కృపారావు బాపట్ల.**

---

**రెవ.డా॥ రావూరి కృపారావు గారికి**

హన్నాకృప అభినందనలు...

మీరు మొదటినుండి హన్నాకృపను అభిమానించి నందుకు, ఇప్పుడు ఈ ఉత్తరం వ్రాసినందుకు నా హృదయ పూర్వక వందనములు.

హన్నాకృపలో ప్రసంగములు, ఫోటోలు, ప్రకటనలు నిషేధించి, వ్యక్తిగత సాక్ష్యములు యేసుప్రభువు మన జీవితాలలో, కుటుంబములలో, సంఘములలో చేసిన అద్భుత కార్యములు, ఆశ్చర్యకార్యములు ప్రచురిస్తున్నాము.

అణగద్రొక్కబడిన జనాంగమును, యేసుప్రేమతో ఉద్ధరించుటకుగాను తమ ప్రాణాలను కూడ ప్రణమిల్లి, ప్రయాణాలు చేసి వచ్చి, బహు శ్రమలను భరించి, ఈనాడు నాలాంటివారిని పదిమందిని నిలబెట్టిన మిషనరీల సేవను నేటి తరములవారు గ్రహించి ప్రభువువైపు తిరిగి కృతజ్ఞత కలిగి జీవించుటకు దోహదపడగలదని తలుస్తాను.

ఈ విషయంలో శ్రీ బొప్పూరి విజయం గారు బేస్తవారిపేట నుండి వ్రాస్తునందులకు వారికి వారిని పోత్సహించిన మీకు నా వందనములు. బేస్తవారిపేట మాత్రమే కాక ఎన్నో ప్రదేశాలలో, ఎన్నో పట్టణాలలో ఈ విధమైన పరిచర్య జరిగినది. తెలిసిన వారు వ్రాసి పంపితే హన్నాకృప ఆహ్వానిస్తుంది.

మీకు వందనములు తెలుపుకుంటూ, ప్రభువు సేవలో

**సామ్యేలు రాజేంద్ర**

---

**11వ పేజి తరువాయి భాగం**

అంతేకాని స్వస్థతలకు ప్రథమస్థానమియ్యలేదు. స్వస్థతలు సువార్తను బలపరచి, స్థిరపరుస్తాయి తప్ప సువార్త స్వస్థతల కొరకు కాదు. "ప్రభువు వారికి సహకారుడై యుండి వెను వెంట జరుగుచు వచ్చిన సూచకక్రియల వలన వాక్యము స్థిరపరచుచుండెను" అని మార్కు 16:20 చెబుతోంది. సువార్తకు ప్రాధాన్యతనివ్వని కొందరు దైవజనుల ధోరణి ఏమంటాము? వాళ్ళది సువార్త కాదు! స్వవార్త. స్వకీర్త సొంతబాకా!

దేవుడిచ్చిన కృపావరాన్ని పేరు పక్కన డిగ్రీలా తగిలించుకోవడం ఎంత వరకు సమంజసం. "ఆత్మీయ స్వస్థత లేదా, ఆత్మ రక్షణను అప్రధానం చేసి రోగాలనుండి విడుదల కల్గిస్తామని చెప్పుకోవడం ఏమి ధర్మం?" ఆత్మ రక్షణ పాప విమోచనకు దోహదపడని స్వస్థత ఒక్కమాటలో చెప్పాలంటే అది నిజమైన అస్వస్థత.

"ఏమంటావు మిత్రమా!" అంది కుర్చీ.

"నిజమే కుర్చీ గతంలో ఎక్కడ చూచినా ఉజ్జీవ సభలు జరిగేవి. ఇప్పుడు ఉజ్జీవాన్ని వదిలేసి స్వస్థతల వెంట బడటం సరికాదు. స్వస్థత రక్షణకు దారితీసే మాట ఎలా ఉన్నా రక్షణే నిజమైన స్వస్థతకు మార్గమౌతుంది. "ఇంతకూ నీ స్వస్థత మాట ఏమిటి?" అని అడిగాను విరిగిన కుర్చీ హ్యాండ్‌రెస్ట్ వైపు చూస్తూ...

"ప్రభువు సహాయం చేస్తాడు. నీవు ప్రార్థించు" అంది కుర్చీ.

నేను దాన్ని బాగుచేయించాలనే ఒక దృఢ నిశ్చ యానికి నడిపించబడ్డాను. ఆ పాటికే! అంతలో చర్చిలో ప్రారంభ కీర్తన మొదలైంది. నేను కుర్చీతో సంభాషణ ముగించి పాటల పుస్తకం తెరిచి అందరితో నా గొంతు కలిపాను.

**(సమాప్తం)**

# పౌలు - తెక్లా

పరిశుద్ధ పౌలు బర్నబా మొదటి సువార్త సేవ దండయాత్రలో పిసిదినియలో, అంతియొకయ పట్టణానికి వచ్చారు. అక్కడ గొప్ప ఉజ్జీవ పూరితమైన సేవ జరిగినది. కానీ యూదులు, పట్టణంలోని దైవభక్తి గల గొప్పింటి స్త్రీలతో మాట్లాడి వాళ్ళతో పౌలు, బర్నబాల మీద కోపం కలిగేటట్లు చేశారు. పౌలు, బర్నబాలు తమ నిరసనకు చిహ్నముగా కాలి ధూళి దులిపి "ఈకొనియ" అనే పట్టణానికి వచ్చారు. ఈ పట్టణం పిసిదినియ అంతియొకయకు దక్షిణ దిశగా అరవై మైళ్ళ దూరంలో ఉన్నది.

పౌలు, బర్నబా పిసిదినియ అంతియొకయ నుండి ఈకొనియకు వస్తున్నారని "ఒనిసిఫోరస్" అనే విశ్వాసి విన్నాడు. అయితే అతను పౌలును ఎన్నడూ చూడలేదు. కాని పౌలు పెద్ద ఎత్తరి కాదని, తలమీద పలుచని వెంట్రుకలు, కోటేరు ముక్కు, కనుబొమ్మలు రెండూ చిన్నగా ఉండి కలుసుకుని ఉంటాయని, బలమైన శరీరమని, ముఖము ఎప్పుడు దయ కలిగి ఒక్కోసారి చూపరులకు దేవదూత వలె కన్పిస్తాడని విన్నాడు.

పౌలును కలుసుకోవటానికి లుస్త్ర వెళ్ళే రాజబాట మీద రహదారి చీలిపోయే చోట నిలుచుని దారిన వెళ్ళే ప్రయాణీకులందరిని పరీక్షించి పౌలును గుర్తించి ఈకొనియ లోని తన ఇంటికి తీసుకుని వెళ్ళాడు.

అక్కడ జనం పౌలుగారిని గొప్పగా ఆదరించారు. మోకరించారు. అక్కడ ప్రార్థన పెట్టడం, రొట్టెవిరవడం, మొదలయిన కార్యక్రమాలు బాగా జరిగినవి.

ఒనిసిఫోరస్ ఇంటి ప్రక్కన ఓ గొప్ప ధనవంతుల మిద్దె ఉంది.ఆ ఇంట్లో "తెక్లా" అనే ఇరవై సంవత్సరాల యువతి ఉన్నది. ఆమె తల్లి తియోక్లియా.

పౌలుగారి కంచు కంఠంలో నుండి వస్తున్న సువార్త "తెక్లా" చెవిన పడింది. ఆ సువార్త ఆమెను పట్టుకున్నది. ఇరవై నాలుగు గంటలు ఆమె ఒనిసిఫోరస్ ఇంటి ప్రక్కనున్న కిటికీలో కూర్చొని అన్నాహారాలు మాని ధ్యానములో ఉండిపోయింది. ఆమె స్థితి చూసిన తల్లి హడలిపోయింది. తెక్లా ప్రేమికుడు తిమిరియా కలత చెందాడు. రాత్రింబవళ్ళు తెక్లా స్థితిచూసి వారెంత బలవంతము చేసినా తెక్లా నిద్రాహారాలు మాని ఆ కిటికీ వద్దనుండి పౌలు నోట ఏ మాట వస్తుందో అని అతనిని కనిపెట్టుచుండేది.

అప్పుడు 'తిమిరియ' పట్టణ న్యాయాధికారుల వద్దకు వెళ్ళి తనను పెండ్లాడబోయే యువతికి ఏదో మాంత్రికుని బోధలకు మతిచెడింది అని ఫిర్యాదు చేశాడు. ఆ ధనవంతుని ఫిర్యాదుకు న్యాయాధిపతులు పౌలును చెరసాలలో వేశారు.

ఆ రాత్రి తెక్లా తన మెడలోని హారమును లంచముగా తన ఇంటి కాపలాదారుకి ఇచ్చి, తప్పించుకుని చెరసాల అధిపతికి లంచం ఇచ్చి పౌలు ఉన్న బంధికానా గదికి చేరింది. పౌలు ఏమి భయపడకుండా ఆమెకు అక్కడే రక్షణ సువార్తనందించాడు. ఆమె యేసును తన రక్షకునిగా స్వీకరించింది.

తెల్లవారి - తిబిరయ - చెరసాలలోని తెక్లాను చూచి అధిపతుల వద్దకు తీసుకుని వెళ్ళారు. వాళ్ళు పౌలును బెత్తాలతో కొట్టి దేశ బహిష్కర చేశారు. తెక్లాని యవ్వనస్త్రీలు భయపడేటట్లు చెయ్యమన్నారు. సంతపేటని 'ఎరీనా' అంటారు. అక్కడ ఓ చెక్క అరుగు మీద తెక్లాని ఓ గుంజకు దిగంబరిగా కట్టివేశారు. పిల్లలు, పెద్దలు, గడ్డి, కట్టెలు కూర్చి తెక్లా చుట్టూ పేర్చిన తరువాత నిప్పు పెట్టారు. బ్రహ్మాండమైన మంట లేచింది. కానీ తెక్లా కాలలేదు. పైన పెద్ద మేఘము వచ్చి మంచి వర్షం కురిసింది. తెక్లా విడుదల అయి పౌలుగారిని వెదుకుతూ బయలుదేరింది.

పౌలు ఒనిసిఫోరస్ కుటుంబముతో కలసి 'ఈకొనియ' పొలిమేరల్లో పాడుబడిన సమాధుల దగ్గర దాగుకుని యున్నారు. తెక్లా చనిపోయినదని భావించి రోదించారు.

ఓ రోజు బజారులో రొట్టెల అంగడిలో ఒనిసిఫోరస్ కుమారుడ్ని తెక్లా చూసింది. వారిద్దరు పౌలు దగ్గరకు వచ్చారు.

నేను నా వెంట్రుకలు కత్తిరించుకుని పురుషుని వలె నీ వెంట వస్తాను అన్నది. పౌలు అందుకు ఒప్పలేదు. ఒనిసిఫోరస్ కుటుంబము ఊరిలోకి వెళ్ళిపోయారు. పౌలు, తెక్లా పిసిదినియ అంతియొకయ పట్టణానికి వచ్చారు. వాళ్ళు పట్టణంలో ప్రవేశించేటప్పటికి గొప్ప పండుగ వేడుకలు జరుగుచున్నవి. ఆ రోజు క్రీడారంగములో క్రూరమృగాల ప్రదర్శన ఉన్నది. ఆ ఊరేగింపులో అలెగ్జాండరు అనే ముఖ్య పూజారిని ఊరేగిస్తున్నారు. తెక్లాను అలెగ్జాండర్ చూశాడు. వెంటనే ఆమె దగ్గరకు వచ్చి గట్టిగా కౌగిలించుకుని పౌలుతో ఈ అమ్మాయిని ఎంతకి అమ్ముతావు అని అడిగాడు. ఈ అమ్మాయి ఎవరో నాకు తెలియదు అని పౌలు గుంపులో కలిసిపోయాడు.

అలగ్జాండరు కౌగిలింత నుండి తప్పించుకోవటానికి తెక్లా అతని తలపాగాను పీకి వేసింది. అతని దుస్తులు చించి, ఆమె చాలా పెద్ద కేక వేసింది. పెద్ద పూజారి అతని పూజా దుస్తులలో ఉండగా ఆమె అవమానించింది. ఆమె దైవద్రోహం చేసింది.

'ఎరీనా' అంతా జనంతో నిండిపోయింది. పాంటెయా దేశపు రాణి 'త్రిఫేనా' కూడా ఆ రోజు ఆటలు చూడటానికి వచ్చింది.

తెక్లాని 'ఎరీనా' మధ్యలో వదిలి క్రూర జంతువులను ఆమె మీదకు వదిలారు. అందులో ఒక ఆడ పులి పరుగెడుతూ తెక్లా కాళ్ళ దగ్గరకు వచ్చింది. ఏ జంతువయినా తెక్లా దగ్గరకు వస్తే దాన్ని చీల్చి వేయసాగింది.

అప్పుడు తెక్లా ఇలా ప్రార్థన చేసింది – నా తండ్రివైన ప్రభువా! నా దేవుడైన యేసుక్రీస్తు తండ్రీ! మా మెస్సయ్య తండ్రివి నీవే! హింసించబడుతున్న వారిని విమోచించువాడవు నీవే. నీ దాసురాలనైన నేను ఈ ప్రజల మధ్యలో దిగంబరినైయున్నాను. ఈ సమయములో నీ దాసురాలను జ్ఞాపకముంచుకొనుము.

ఆమె ప్రార్థన ముగించగానే ఆమె ఎదురుగా పెద్ద నీటిమడుగు ఆమె ఎదురుగా ఉన్నది. 'ఇదే నన్ను నేను శుద్ధిచేసుకొనుటకు సరియైన సమయము. ప్రభువైన యేసు నామములో నాకు నేనుగా బాప్తీస్మము తీసుకుంటున్నాను. ఇది నాకు ఆఖరి దినము. అనుకుంది. అక్కడ ఉన్న స్త్రీలందరు నీవు నీళ్ళలో దూకవద్దు అని పెద్దగా అరుస్తున్నారు. కానీ తెక్లా నీళ్ళలోకి దూకింది. ఆ నీళ్ళలో ఉన్న 'సీలు' చేపలు అన్నీ ఓ మెరుపు వల్ల చచ్చిపోయినవి.

ఎరీనాలోని విషజంతువులు కానీ, క్రూరమృగాలు కానీ తెక్లాను ఏమీ చెయ్యలేకపొయ్యాయి. అప్పుడు ఆ దేశ గవర్నరు 'నీ వెవరవు?' అని అడిగాడు.

'నేను జీవముగల దేవుని దాసురాలను' అని సమాధానం చెప్పింది. గవర్నరు ఆమెకు మంచి దుస్తులు తెప్పించి ఇచ్చాడు.

'ఒకానొక రోజున నేను రక్షణ వస్త్రాలతో కప్పబడ బోతున్నాను' అని తెక్లా ఆ వస్త్రాలు ధరించింది. పౌలు కొరకు వెదకటం ప్రారంభించింది. ఆయనను 'మైర్' పట్టణంలో కలుసుకున్నది.

'నేను బాప్తీస్మము తీసుకున్నాను. పౌలుగారు సువార్తలలో చెప్పబడిన ఆ యేసే నాకు బాప్తీస్మము ఇచ్చారు' అన్నది.

పౌలుగారు తన పనిమీద వెళ్ళిపోయాడు. తెక్లా తన పట్టణమైన ఈకొనియకు వెళ్ళిపోయింది.

తెక్లా చరిత్ర మొదట సెలూకియాలోను తర్వాత రోములోను విపరీత ప్రచారములోనికి వచ్చింది. ఈ చరిత్రలో నిజానిజాలు ఎంత లోతుగా ఉన్నవో మనం ఇప్పుడు తేల్చలేము. కానీ చరిత్ర చెప్పినవారు – నాటి క్రైస్తవుల పాట్లు 'ఎరీనా'లోని క్రూరత్వము కన్నులారా చూచినవారే ఈ సంఘటన 'అపోకాలిప్టిక్' సువార్తలలో అపోస్తలుడైన పౌలు – తెక్లా కార్యములు అను గ్రంధములో పలుకరించారు. తెక్లా గ్రీకు వారి ఆరాధ్యమాత అయనది. జస్టినియన్ అనే రాజు తెక్లా జ్ఞాపకార్థముగా ఆస్టిన్స్ అనే పట్టణంలో ఒక చర్చిని, రోమా పట్టణంలో ఒక చర్చిని కట్టించారు.

**(సమాప్తం)**

# ప్రార్థించి నెమ్మది పొందాను

చోరగుడి. కనికరమ్మ - కోలవెన్ను

నా పెద్ద కుమారుడు చోరగుడి జాన్సన్ , రామచంద్రపురములో యమ్.ఎ. చదువుచున్న రోజులలో అక్కడే యమ్.ఎ. చదువుచున్న కృష్ణవేణి అనే అమ్మాయిని ప్రేమించాడు. నాకు స్వయంగా చెప్పే ధైర్యం లేక బొకినాల. ఇశ్రాయేలు గారి తమ్ముడు బి. అబ్రాహాము గారితో ఈ సంగతి తెలుపుమని బందరు నుండి పంపించాడు. ఆయన కూడ భయంతో చెప్పలేక ఆగి అక్కా! అని పిలిచి చెప్పాడు. అతను రెండు, మూడు తరగతులలో నా విద్యార్థే. అతడు విషయం చెప్పాక, నేను మూడు గంటలు ఆపకుండా ఏడుస్తున్నాను. అతను కూడ నన్ను చూచి ఏడుస్తున్నాడు. అయ్యా! నేను ఏవిధంగా చెప్పి పంపించాను. లోకం వైపు చూడకు, జాగ్రత్తగా చదివిరా! నయనా! అశోకుడి తల్లి అశోకుడికి ఇచ్చిన హెచ్చరికలను, చాల బుద్ధి మాటలను చెప్పి పంపించాను. ఈ విధంగా చేస్తాడని అనుకోలేదు. మొగపిల్లల హాస్టల్‌కి ఎదురుగా ఉన్న బావిలో ఆమె, ఆమె స్నేహితురాలు నీళ్ళు చేదుచున్నట్లు, నా కుమారుడు సైకిల్‌పై నుండి వారితో మాట్లాడుతున్నట్లు నా ప్రార్థనలో చూచాను. ఈ విషయం గురించి నేను మా అబ్బాయితో మాట్లాడాను. నా క్లాసుమెంటు అందుకని మాట్లాడాను అని అన్నాడు.

ఆ అమ్మాయిది ఏలూరు. ఆ అమ్మాయి వాళ్ళ అన్నయ్యని పిలిపించి మా అబ్బాయిని చూపించింది. ఆయన చూచి ఇష్టపడ్డాడు. డిసెంబరు 26వ తేదిన ఏలూరు వెళ్ళి అమ్మాయిని చూచాము. మా అమ్మాయి మీ కిష్టమైతే సరి లేకుంటే మీ ఇష్టం అన్నాడు. నాకు మాత్రం ఇష్టం లేదు, వాళ్ళది వేరే కులము (వెలమ). మా మాస్టరు గారు ఏ కులము అయితే నేమి? బుద్ధిమంతురాలైతే చాలు అన్నాడు. నేనైతే నాతో చర్చికి రావాలి, బైబిల్ చదవాలి, ప్రార్థన చేయాలి ఇవి నా షరతులు అన్నాను. ఏలూరులో లేబరు ఆఫీసరుగారి ఇంట్లో సమావేశం వారి బంధువులందరు ఉన్నారు. నాకు నమస్కారం చేసింది. బాగానే ఉంది. నేను మాట్లాడటం మొదలుపెట్టాను. ఇంక మా అబ్బాయి మీద ఉన్న కోపాన్నంతా వారి ముందు కుమ్మరించాను. జాగ్రత్తగా చదువుకుని రమ్మన్నాను, వీడికి పెట్టిన డబ్బుతో రెండు ఎకరాలు పొలం కొనియుందును, ముచ్చువాడు, కటిక ముచ్చువాడు అని తిట్టాను. ఇంకా తిడితే ఏమౌతాడో? అని భయం వేసి ఆపేశాను. కాని నాది ఒక షరత్ నా ఇష్టం దేవునికి సంబంధించినది. నేను ఉపవాసం ఉండి ప్రార్థించుకుంటాను, సరేనన్న జవాబు వస్తే మీకు తెలియ జేస్తాను అని చెప్పాను. కోలవెన్ను వచ్చాము. బిడ్డను చూడకుండ, మాట్లాడకుండ నిమిషము కూడ ఉండలేని నేను, ప్రార్థన మొదలు పెట్టాను.నా రెండు చేతిగుడ్డలు కండ్లనీళ్ళతో తడిసినవి. ప్రార్థన చేస్తూనే ఉన్నాను. నేను చూచి వచ్చిన అమ్మాయే బ్లూ జాకెట్, సిల్కు చీర దానిపై చంకీలు కుట్టియున్నవి. తలపై వైయిల్ కూడ ఉన్నది. తలపై ముసుకువేసికొని నేను మోకరించియున్న దగ్గర నాకు ఎదురుగా మోకరించింది.

ఇది కల కాదు సర్వ సత్యం, ప్రభుని తారీఖు చూపించమన్నాను. ఏప్రిల్ 15వ తేది. చూపించాడు. శుభ లేఖపై వాక్యము వేయుటకు ఉదయం 8గం॥ ప్రార్థన మొదలుపెట్టాను. మధ్యాహ్నం 3గం॥ సామెతలు 19:14 వచనం బయలుపడినది. సుబుద్ధిగల భార్య యెహోవా యొక్క దానము. అదే శుభలేఖపై వేశాము. అదే బ్లూ చీర మా ఇంటికి వచ్చినప్పుడు కట్టింది. ఈ చీర నీదేనా అని ఆ అమ్మాయిని అడిగాను. నాదేనండి అని చెప్పింది.

ఇప్పుడు నా పెద్ద కోడలు కృష్ణవేణి బైబిల్ స్టడీ చేస్తుంది. చర్చికి రెగ్యులర్‌గా హాజరౌతుంది. డా॥ థామస్ అయ్యగారితో కృష్ణానదిలో బాప్తీస్మము తీసుకున్నది. బాగా ప్రార్థన చేస్తుంది. వారికి ఇద్దరు పిల్లలు. ఆడపిల్ల స్రవంతి, కుమారుడు రాహుల్......

**(సశేషం)**

# హైదరాబాదు సహోదరి

హైదరాబాదు నుండి వచ్చిన వినయ్ కుమార్ రిటైర్ ఎ.సి.పి.గారు 31-7-10 తేది. ఉదయం 11గంటలకు చీరాల సిపాయిపేట నుండి ఫోను చేసారు. వారిని చూడటానికి చీరాల వెళ్దామంటే చార్జీకి డబ్బులు లేవు అలానే కూర్చుండి పోయాను.

టైం గడిచిపోతుంది. పాసింజరు ట్రైన్ 12.30 నిమిషాలకి. నాకుమారుని పిలిచి ఎటియమ్‌కి వెళ్ళి ఎవరయినా! అందులో ఆన్‌లైన్‌లో డబ్బు వేశారేమో! చూడమని చెప్పటానికి లేచాను. కాని ఆన్‌లైన్‌లో డబ్బులు వేశామని ఎవరూ చెప్పకుండా! ఎటియమ్‌లో వెదకటం అవిశ్వాసమని కూర్చున్నాను. టైం గడిచి పోయింది. మరలా అరగంట ఆగి నా కుమారుని ఎటియమ్‌కి వెళ్ళమని చెప్పటానికి ఆఫీసులో నా కుర్చీలో నుండి లేచాను. ఫోన్ మ్రోగింది. హైదరాబాదు నుండి మాట్లాడుతున్నాను. "హన్నాకృప ఆఫీసువారేనా!" అని అవతల స్వరము. కొంచెం పెద్ద వయసున్న సహోదరి స్వరమును విన్నాను. ఔనండి సామ్యేల్ రాజేంద్రని మాట్లాడుతున్నాను అని చెప్పాను. ఆమె – మీకు డబ్బులు పంపాలంటే చెక్కుతో పంపించాలా, లేక డి.డి చేసి పంపించాలా, ఎలా! పంపాలి అని అడిగారు.

అమ్మ మీరు "హన్నాకృప" పాఠకులా అని అడిగాను. ఔనండి అని చెప్పారు. అయితే "హన్నాకృప" పత్రిక రెండవ పేజిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కె. సామ్యేల్ రాజేంద్ర ఆన్‌లైన్ నంబరు ఉంటుంది. మీరు స్టేట్ బ్యాంక్‌లో డబ్బు కడితే అయిదు నిమిషాలలో నాకు అందుతుంది అని చెప్పి, మీ పేరు చెప్పండి అని అడిగాను.

డబ్బు వేసిన తర్వాత చెబుతాను అని ఫోను పెట్టేశారు. నేను నా సెల్‌లో పడిన లాండ్‌లైన్ నెంబరు (హైదరాబాదు) నోట్ చేసుకున్నాను. తర్వాత నా బల్ల డ్రాలో వెదికితే 15రూపాయలు చిల్లర దొరికింది. వెంటనే స్టేషన్ వెళ్ళి జాండ్రపేట టిక్కెట్టు తీసుకుని చీరాల విజయ హాస్పిటల్‌కి ఆటోలో వెళ్ళి హైదరాబాదు నుండి వచ్చిన, శ్రీ కట్టా రాజ్ వినయ్‌కుమార్ గారిని వారి సహోదరి శ్రీమతి నాగేశ్వరిగారితో మాట్లాడుతుంటే ఫోన్ మ్రోగింది. ఫోన్ చూసాను హైదరాబాద్ నెంబరు లేచి ప్రక్క గదిలోకి వెళ్ళాను.

సామ్యేల్ రాజేంద్రగారేనా! అని అడిగారు ఔనండి అని చెప్పాను. అకౌంట్‌లో డబ్బులు వేశాను అన్నారు. ఈ రోజు శనివారం కదా! ఇంతలో ఎలా వేశారు? అనుకుంటూ, అమ్మా! మీ పేరు అడిగాను. మాట్లాడలేదు. అమ్మా! ఎంత వేశారు అని అడిగాను. "పదివేలు" అన్నారు. నేను ఆశ్చర్యంతో ఒక్క క్షణం ఆగి ఎంత వేశారమ్మా! అని మళ్ళీ అడిగాను. "టెన్ తౌజండ్" అని చెప్పారు. అమ్మా! దయచేసి మీ పేరు చెప్పండి అని అడిగాను. పేరు చెప్పకుండా! ఫోన్ పెట్టేశారు.

వెంటనే నా కుమారుడు "హన్నాకృప" ఎడిటర్ నతనియేల్‌కి ఫోన్ చేసి ఎటియమ్‌కి వెళ్ళి నా అకౌంటులో ఎంత ఉన్నాదో! చూడు అని చెప్పాను. బ్యాలెన్సు లేదుగా! అన్నాడు. ఎటియమ్ కార్డు నతనియేలు ఆపరేట్ చేస్తుంటాడు నీ కెందుకు చెప్పిన పని చేయి అన్నాను కొంచెం కోపంగా!

పది నిమిషాలు తర్వాత ఫోను చేసాడు. పదకొండు వేలు ఉన్నవి అన్నాడు. ఫోన్‌లోనే ఆశ్చర్యపోయాను. ఒంగోలు వచ్చిన తర్వాత ఆ డబ్బులుడ్రా చేశాను. ''హన్నాకృప'' పదకొండవ వార్షికోత్సవ పనులు ప్రారంభించాము. ఆ డబ్బులు పంపించిన సహోదరి మాట్లాడిన ఫోన్ నెంబరుకి నాలుగయిదు రోజులు ప్రయత్నించాను ఎవరు రిసీవ్ చేయాలేదు. చివరికి ఒకసారి లిఫ్ట్ చేసారు కాని రాంగ్ నెంబరు అని పెట్టేశారు.

ఆగష్టు 17వ తేది. "హన్నాకృప" పదకొండవ వార్షికోత్సవ వేదుకకు, పుస్తకావిష్కరణకు అవసరమైన ఆర్థిక సహాయంలో అధిక భాగం భరించిన హైద్రబాద్ సహోదరికి దేవుని ద్వారా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

# చీకటి నుండి వెలుగులోనికి.....

**సహోదరుడు మహ్మద్ జైనుద్దీన్ ఖాన్ గాజి యొక్క జీవిత చరిత్ర**

ప్రభువైన క్రీస్తు యేసు నందు రక్షింపబడిన సహోదరి, సహోదరులకు మరియు చిన్నపెద్దలకు నా యొక్క హృదయపూర్వక వందనములు ఆమేన్..!

నాపేరు మహ్మద్ జైనుద్దీన్ ఖాన్ గాజి (యం.జడ్.కె. గాజి) అయి ఉన్నది. నా జన్మము స్వచ్ఛమైన ముస్లిం కుటుంబంలో అలిగడ్ ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగింది. ఏ గ్రామంలోనైతే నేను జన్మించానో ఆ గ్రామంలోని జనాభా సంఖ్య 35 వేలు ఇంచుమించు ఉంది. అచ్చట ఒక్కరు కూడ క్రైస్తవులు లేరు. కేవలం ముస్లింలు మరియు హిందువులు ఉన్నారు. నాకు ఏ ఒక్కరు కూడా యేసుక్రీస్తు యొక్క సాక్ష్యం చెప్పలేదు. అంతే కాదు ఎవరు కూడా యేసుక్రీస్తు యొక్క సహవాసం గూర్చి చెప్పలేదు. ఇప్పుడు నేను ఏదైతో ఉన్నానో ఇది క్రీస్తు యొక్క కృపతో ఉన్నాను. నేను ముస్లింనై ఉన్నప్పుడు నాకు నేనుగా చాలా మంచిగా మరియు మా యొక్క ధర్మాన్ని సరియైనదిగా అనుకునేవాడిని ఒక రోజు ఇలా జరిగింది. ప్రభువైన యేసుక్రీస్తు నాకు దర్శనమిచ్చారు. మరియు అదే దర్శనం నా మనస్సులో ప్రశ్నిస్తు ఉండేది. అదే ప్రశ్న సరియైనదిగా కనిపించింది. ఇలా ఉండగా నేను పెరుగుతూ, చదువుకుంటు ఉండగా! అలిగఢ్ పట్టణం నందు నా చదువు కొరకు 1992సం॥లో వచ్చాను. నాలో క్రీస్తు ప్రేమ వెలుబడుతుంది. ఎందుకనగా యేసుక్రీస్తు నాకు సత్యం యొక్క దర్శనం ఇచ్చి సత్యం యొక్క ఋజువు ఇచ్చాడు. అలాగే అదే ప్రేమ నన్ను 1992 సం॥లో సి.యం.సి. (సెంట్రల్ మెతడిస్ట్ చర్చి)లో తీసుకుని వెళ్ళారు. (అలిగడ్) ఆ తర్వాత కొన్ని సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. ఆ తర్వాత నేను ప్రతివైపు నన్ను నేను ఒంటరితనాన్ని అనుభవించేవాడిని. చర్చికి వెళ్ళు అని నా అంతరాత్మ చెబుతూ ఉండేది. కాని ఆ పట్టణంలో నాకు ఈ చర్చి ఒక్కటే తెలిసి ఉంది. అయితే నేను ఒకటి ఆలోచించాను. సినిమాకి వెళ్ళతానని చెప్పి శనివారం రాత్రి ఇంటి నుంచి బయలుదేరి 100,200 కిలోమీటర్లు దూరం వెళ్ళి చర్చి ప్రార్ధనలో పాలు పొందేవాడిని అప్పుడు నాకు ఆర్.సి.యం. చర్చిలో ఫాదర్‌తో పరిచయం అయింది. మరియు ఆ ఫాదర్ నన్ను ఎంతో ప్రేమించారు. మరియు నేను ఆర్.సి.యం. వారి సేవను చూసాను. మరియు నా మనస్సులో అనిపించింది నేను కూడా ఇలా చేయాలి. పేదలను, అనాధలను సహాయం చేయాలని. ఈ పనిని చేయడానికి నేను సి.ఐ.డి. పోలీస్‌గా పనిచేసాను. ఆ తర్వాత ఉద్యోగాన్ని విడిచిపెట్టాను.

ఆ తర్వాత నేను బొంబాయ్ ఫిల్మ్‌సిటికీ వెళ్ళాను. ఎందుకంటే ఏదైతే నేను చేసిన ఉద్యోగం ఉందో దాని ద్వారా వచ్చే వేతనం నాకు చాలా తక్కువ అనిపించింది. మరియు నాకు కథలు, పాటలు వ్రాసే ఆసక్తి ఉండేది ఇదే ఆశతో బొంబాయ్‌కి వెళ్ళాను. నేను ఆలోచించాను కథలు, పాటలు వ్రాస్తాను మరియు రోజుకి లక్షలు సంపాదిస్తాను మరియు పెద్ద కోటీశ్వరుడైపోతాను. పేదలకు, అనాధలకు మరియు వృద్ధుల కొరకు హాస్టల్ కడతాను. ఇలాంటి సేవ అని అనుకున్నా మరియు నేను చర్చికి వెళ్ళడం, బైబిల్ చదవడం విడిచిపెట్టాను. అప్పుడు నాకు బొంబాయ్‌లో, చాలా భయంకరంగా కలలు వచ్చేవి. నేను చెప్పలేను అవి ఎంత భయంకరంగా ఉన్నాయో నేను కలలో కేకలు వేసెవాడిని నా సత్యందైవం యేసుక్రీస్తు దర్శనం ఇచ్చారు మరియు నేను నిన్ను చిన్ననాటి నుండి కాపాడుతూ, ప్రేమిస్తూ వచ్చాను. కాని నీవు నా ప్రేమను అర్ధం చేసుకోలేదు. నీవు అనుకుంటున్నావు, నీవు ధనికుడివై, పేదలను, అనాధులకు సహాయం చేయాలని, కాని నీకు తెలియదు పేదలు, అనాధులు ఎవరని యేసుక్రీస్తు చెప్పాడు పేదలు, అనాధులు ఎవరనగా ఎవరికైతే నా పేరు తెలియక నన్ను తెలుసుకోక ఉన్నారో వారు అసత్యంలో ఉన్నారు. వారే పేదలు, అనాధులు. లే! లేచి నడువు మరియు బొంబాయ్ నుండి నా ఇంటికి వెళ్ళాను. జీవితంలో పెద్ద సమస్యను ఎదుర్కొన్నాను. (ప్రాణహాని) మరియు మొదటి

సారిగా ఆ రోజు నేను చాలా ఏడ్చుకుంటు ప్రార్థించాను. ప్రభు నాకు వరంగల్ ఆంధ్రప్రదేశ్ యొక్క దర్శనం ఇచ్చారు. మరియు నేను నా ఇంటి నుండి అబద్ధం చెప్పి 13 ఆగష్టు 1999 సంవత్సరం వరంగల్ ఆంధ్రప్రదేశ్‌కు బయలు దేరాను. 14 తేది నేను వరంగల్ వచ్చాను. 15తేది ప్రభు నాకు ఇక్కడ (వరంగల్)లో ఒక నా ఇల్లులాంటి కుటుంబాన్ని ఇచ్చాడు. అదే కుటుంబం సహాయంతో బైబిల్ కాలేజ్ చేశాను. 2001సం॥ నుండి దేవుని సేవలో నడుస్తున్నాను. మరియు ఇప్పటి వరకు ఈ కుటుంబం సహాయంతో ముందుకు సాగుచున్నాను. కాని ఈ రోజు వరంగల్ నాకు క్రొత్త ఏమి కాదు మరియు నాకు ఇక్కడ ఇండ్లు ఉన్నాయి. మరియు నేను వరంగల్ వాసినైపోయాను. ప్రభు దయతో ఈ కొద్ది సమయంలో మరియు చిన్నవయస్సులో భారత దేశపు "28" రాష్ట్రాల్లో మరియు "6" ఇతర దేశాల్లో ప్రభు యేసు తన మహిమార్థమై నన్ను వాడుకుంటున్నాడు. మరియు ప్రభుకృపతో, వే, ట్రూథ్, లైఫ్ మైనార్టి మినిస్ట్రీస్‌ను స్థాపించాను. దీని యొక్క డైరెక్టర్ ఫౌండర్‌గా ఉన్నాను మరియు నాతో ఏడుగురు ముస్లిం సహోదరులు కలిసి పనిచేయుచున్నారు. మరియు ఈ పరిచర్యలో యేసుక్రీస్తు కృపతో "160" ముస్లిం సహోదర్లను సత్యంలోకి నడిపించాం 2004 సం॥ నుండి మేము ప్రతి సంవత్సరం ముస్లిం కన్వర్ట్ సెమినార్ పెడతాము. (2008) ఇది నా యొక్క సేవ క్లుప్త సాక్ష్యం. మీరు నన్ను పిలిచినట్లయితే నేను మీ మధ్యకు వచ్చి నా సాక్ష్యంను మరియు వాక్యపరిచర్య చేస్తాను. మీతో నా విజ్ఞాపన ఏమిటంటె నా పరిచర్య (ఇండిపెండెట్‌గా ఉంది) నా కొరకు, నా కుటుంబం కొరకు, ముందున్న సేవా దర్శనం కొరకు ప్రార్థన చేయండి. మరియు ప్రభువు ప్రేమలో సహకరించి, మరియు లెటర్ వ్రాయగలరని లేక ఫోన్ చేయగలరని ఆశపడుచున్నాను ధన్యవాదులు.

**(సమాప్తం)**

**బ్రదర్ యం.జడ్.కె. గాజి**
**వే ట్రూథ్ లైఫ్ మైనిర్టీ మినిస్ట్రీస్**
**పోస్టు బాక్స్ నెం. 79 వరంగల్ - 506 002.**
**(ఎ.పి.) ఇండియా**
**సెల్ - 09247480675, 09391029258**

## 3 వ పేజి తరువాయి భాగం

సేవకు కావలసిన డబ్బు కొరకు అమితముగ ఆలోచించి ప్రార్థించుచూ, ఇతరులను ప్రార్థంచమని అడగటము ఇవి మన హృదయాన్ని ఆయన నుండి దూరం చేస్తుంది.

కరీంనగర్ ఇబ్రహీంపట్నంలోని రత్నకుమారి కిరసనాయిలు కొరకు ఉంచిన డబ్బులు చర్చిలో ప్రేరేపితమై దైవజనునికి ఇచ్చినందు వలన ఆమె తన భాధ్యతను మర్చి పోలేదు. హృదయంలో తన అవసరము అనే విగ్రహాన్ని తొలగించినందున తన హృదయంలో ఉన్న యేసుప్రభువు ఆమె అవసరాన్ని (కిరసనాయిలు) అధికంగా! తీర్చాడు.

ధనము కావలసినంత ఉన్నా, ఒకవేళ ధనాపేక్ష కలిగి సంపాదించినప్పటికి దేవుని చిత్తము లేకుండా దానిని అనుభవించుట మనకు చేత కాని పని. అందుకే పౌలుగారు 1తిమోతి 6:17లో సుఖముగా అనుభవించుటకు సమస్తము మనకు ధరాళముగా దయచేయు దేవుని ఆరాధించవలెను కాని ధనాపేక్ష అనే విగ్రహారాధన వలన మనం ఎంత చేసినా, నటించినా, చివరికి వెర్రివారము అవుతాము.

**(సశేషం)**

---

## ప్రశ్నలు - జవాబులు

**బైబిలో కొన్నిచోట్ల " సెలా " అని వ్రాయబడి యున్నది. దానికి అర్థం ఏమిటి?**

**శ్రీ పల్వాయ్ ధర్మేష్ (కె. సముద్రం)**

**జవాబు:-** "సెలా" అనే మాట 71 సార్లు కీర్తన గ్రంధములోను, హబక్కూకులో నాలుగు సార్లు కనిపిస్తుంది. "సెలా" అనే మాటకు అర్థము సంఘము పాట పాడేటప్పుడు స్వరము పైకెత్తమని కాని, చేతులు ఎత్తమని కాని భావన.

# అల్ఫా ఓమెగా



బి.ఎ.విజయం, బేస్తవారిపేట.

నలభై, యాభై సంవత్సరాలకు పూర్వం ప్రకాశం, కర్నూలు, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో ట్రైనింగు పొందిన ఉపాధ్యాయులలో కనీసం ఎనభై శాతం మందిని ఈ ట్రైనింగు పాఠశాలే ఉత్పత్తి చేసిందని గర్వంగా చెప్పుకోవచ్చు.

అప్పుడు ఈ ట్రైనింగు స్కూలు కర్నూలు జిల్లాలో ఉండేది. ఇక్కడ ఉండే ఎ.బి.యం. ప్రైమరీ పాఠశాల తప్ప ఈ ప్రాంతములో మరి ఎక్కడ ఏ పాఠశాల లేదు. అందు వలన క్రైస్తవ ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు వారి ట్రైనింగు పూర్తి చేసిన వెంటనే దొరగారు వారిని పిలిపించి, ఒక జాబు ఇచ్చి మీరు పలాన గ్రామానికి వెళ్ళి ఆ గ్రామ సభ్యులను, పెద్దలను కలుసుకుని ఆ గ్రామంలో ఒక ప్రైమరీ పాఠశాలను స్థాపించి, అక్కడి పిల్లలందరికి విద్యాబుద్ధులు నేర్పించండి అని చెప్పి, వారిని పంపేవారు. అలా వెళ్ళిన వారికి గ్రామస్థులు కూడ పూర్తి సహాయసహాకారాలు అందించేవారు. మన ఊరికి కూడా ఒక బడి వస్తుందనే భావన వారికి ఎక్కువ ఆనందం కలిగించేది. కనుక ఇక ఆ ఉపాధ్యాయుడు ఉద్యోగం సంపాదించుకున్నట్లే. ఆ తరువాత దొరగారే ప్రభుత్వ అధికారుల దగ్గరకు స్వయంగా వెళ్ళి మాట్లాడి, స్కూళ్ళ ఇన్స్పెక్టరు గారిని తనిఖీలకు రమ్మని ఆహ్వానించి చివరకు ఆ పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపుతో పాటు జీతాల గ్రాంటు కూడ వచ్చేటట్లు సహాయం చేసేవారు. ఆ టీచరు ఇకపై ప్రభుత్వ ఉద్యోగి అంతే..!

ఇప్పటిలాగ డి.యస్.సి.లు, కౌన్సిలింగులు, ఇంటర్వ్యూలు ఇవేవి లేవు, కేవలం దొరగారి చేతి జాబులే అన్నీ. అలాగున పాఠశాలలే లేని ఈ సీమలో దాదాపు ఒక వంద పాఠశాలలను స్థాపించి, సీమ అంతటికిని విద్యా దాహాన్ని తీర్చిన ఘనత బేస్తవారిపేట ఎ.బి.యం. సంస్థలకే చెందుతుంది. ఏ గ్రామానికి వెళ్ళినా, ఏ పాఠశాలకు వెళ్ళినా అక్కడ పనిచేసే ఉపాధ్యాయులందరు బేస్తవారపేట ఎ.బి.యం. సంస్థలలో చదివిన వారై ఉండటం ఎంతో గర్వకారణం. కొన్ని స్థలాలలో భార్యభర్తలు ఇద్దరు ఇక్కడే చదివిన వారైయుండి వారిద్దరు ఒకే పాఠశాలలో పనిచేస్తూ హాయిగా ఉండేవారు. ఒకవైపు విద్యాదానం చేస్తూ, మరి యొక వైపు జీవితంలో ఎదుగుచున్నారు.

1957-1958 సంవత్సరాల మధ్యకాలంలో దొరల పుణ్యమా! అని వీరు సంపాదించుకున్న స్వంత మేనేజి మెంటు స్కూళ్ళను ప్రభుత్వం వారు స్వాధీనం చేసికోవటంతో పరిస్థితులు పూర్తిభిన్నంగా మారిపోయినవి. దీనికి తోడు తర్భీదు పొందిన ఉపాధ్యాయుల సంఖ్య విపరీతంగా పెరిగి పోయింది. వీరందరికి ఉద్యోగాలు ఇయ్యలేము అంటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు 1971వ సంవత్సరం నుండి రాష్ట్రములోని ట్రైనింగు స్కూళ్ళను అన్నింటిని కొన్ని సంవత్సరాల పాటు తాత్కాలికంగా మూసివేసింది. ఇదిగో ఇక్కడే ప్రారంభమైంది బేస్తవారపేట ఎ.బి.యం. సంస్థ యొక్క పతనం.

దేవుని యొక్క సుదీర్ఘమైన ప్రణాళికలను వెంటనే గ్రహించటం మానవులకు అసాధ్యం. అలాగే బేస్తవారపేట ఎ.బి.యం. సంస్థల పతనం 1971 సంవత్సరము నుండి ప్రారంభమవుతుంది. అనే విషయాన్ని 1932వ సంవత్సరం లోనే దేవుడు సూచన ప్రాయంగా తెలియజేసినప్పటికి గ్రహించగల శక్తి మానవులకు లేదు. ఈ ఎ.బి.యం. సంస్థలలోనే పాస్టర్లుగాను, సంఘ కాపరులుగాను పనిచేసిన శ్రీ గుర్రం ఐజయ్యగారికి, శ్రీ మల్లెల జాషువగారికి దేవుడు అనుగ్రహించిన గృహాలు చాలా పెద్దవి. నేటి పరిస్థితులతో పోలిస్తే "భవంతులు" అని పిలువబడుటకు అనువైనంత పెద్ద ఇల్లు అవి. కాని 1971వ సంవత్సరం తరువాతనే ఈ గృహాలన్ని రాతి మీద రాయి లేకుండా పూర్తిగా త్రోసివేయ బడ్డాయి. అందుకు కారణం వెంటనే మానవునికి అర్థం కాలేదు. కాని అప్పటి మనుష్యులు మాత్రం ఎవరికి తోచిన రీతిగా వారు తీర్పునిచ్చారు. వారి గృహాలనైతే ప్రభువు రాతిమీద రాయి లేకుండా! పడత్రోశాడే కాని, వారి కుటుంబాలను ఇక్కడ నుండి తప్పించి ప్రక్కకు తీసికొని వెళ్ళి అక్కడ వారిని, వారి కుటుంబాలను, వారి మనుమ సంతానాన్ని కూడ ఊహకు అందని రీతిగా ఆశీర్వదించాడు

అనే విషయాన్ని ఇప్పుడిప్పుడే గ్రహించగలుగుచున్నారు. దేవుడు తనకు ఇష్టులైన వారిని రాబోవు ఉగ్రత నుండి తప్పించటం ఆయన మహాకృపకు నిదర్శనం.

1932వ సంవత్సరము ఇక్కడ ట్రైనింగు స్కూలు స్థాపింపబడిన నాటి నుండి నేటివరకు ఈ ట్రైనింగు స్కూలుకు గాని, 1971వ సంవత్సరం ఈ ట్రైనింగు స్కూలు మూసివేసిన తరువాత దాని స్థానంలో 1972వ సంవత్సరంలో నూతనంగా ప్రారంభించబడిన సి.యస్.యం. హైస్కూలుకు బేస్తవారపేట నివాసులు కాని, దాని పరసర ప్రాంతాల వాసులు కాని ఏ ఒక్కరు ప్రధాన ఉపాధ్యాయులుగా! నియమింపబడకపోవటం గమనార్హం. అందుకు కారణం? ఇక్కడ అర్హత కలిగిన వారు లేకనా? లేకేం. అర్హత కలిగినవారు వందల సంఖ్యలలో ఉన్నారు. కాని దేవుని చిత్తం వేరుగా ఉంది. 1970వ సంవత్సరంలో క్రిష్టాపురం వాస్తవ్యులు కి.శే. శ్రీ బూదాల ఆశీర్వాదం గారి కుమారుడు శ్రీ జార్జి విక్టర్ గారు ఈ పాఠశాలలో పనిచేయటానికి వస్తే నీవు ఉండవలసిన చోటు ఇది కాదు అంటు కొద్ది దినములకే ఆయనను ఇక్కడ నుండి దూరముగా పంపించి, అక్కడ ఆశీర్వదించాడు. "హన్నాకృప" మాసపత్రికలో క్రమంగా శీర్షికలు వ్రాస్తున్న డా॥ కొండెపోగు డేవిడ్ లివింగ్‌స్టన్ మామగారైన శ్రీ నాగెళ్ళ ఏలియాగారు మంచి జ్ఞాని, గణత శాస్త్రంలో మంచి అవధాని, ఇటు ప్రజలతోను, అటు ప్రభుత్వంతోను అనేక ప్రశంసలను అందుకున్న దిట్ట. ఆయన కూడా ఇక్కడివాడే. అయినా దేవుడు నీవు ఉండవలసిన చోటు ఇది కాదు అంటు ఆయనను ఈ దరిదాపులకే రానివ్వలేదు. అలాగే ఈ పాఠశాలలో పని చేయుచున్న శ్రీ పి.సి. అబ్రహాముగారికి, కాకర్ల వాస్తవ్యులు కీ.శే. పర్వపోగు సంసోను గారి కుమారుడు శ్రీ కృపావరం గార్లకు కూడా ఇలాగే జరిగింది. మరి అలాగైతే ఈ స్కూలులో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు

**ఎవరనగా :-** 1932 నుండి 1954 వరకు గుంటూరు వాస్తవ్యులు శ్రీ ఊటుకూరి జోసఫ్‌గారు యమ్.ఎ.యల్.టి. 1954 నుండి 1971 వరకు వినుకొండ వాస్తవ్యులు శ్రీ బొపూరి దానియేలు జోసఫ్‌గారు బి.ఎ.బి.టి. ఆ తరువాత దొనకొండ వాస్తవ్యులు శ్రీ బెజవాడ సూదయ్యగారు, ఒంగోలు వాస్తవ్యులు శ్రీ కంచర్ల కృపారావు గారు, కర్నూలు వాస్తవ్యులు శ్రీ పందుల రాబర్టుగారు, బాపట్ల వాస్తవ్యులు శ్రీ చావలి అన్నాజిరావుగారు, నెల్లూరు వాస్తవ్యులు శ్రీ కంచర్ల క్రిష్టాఫరు గారు, కావలి వారైన శ్రీ మర్లపాటి ప్రకాశరావు గారు, శ్రీ వై.యం. కొండయ్యగారు. ఇలా 1932 నుండి 2010 సం॥ల వరకు బేస్తవారపేట ఎ.బి.యం. కాంపౌండు పరుల పాలనలోనే మగ్గింది. కాని స్వపరిపాలనే లేదు.

అంటే ప్రారంభం నుండి సవతి తల్లి ప్రేమలే గాని కన్నతల్లి ప్రేమకు నోచుకో లేదు ఈ కాంపౌండు. సీత కష్టాలు సీతవి, పీత కష్టాలు పీతవి అన్నట్లు ఎ.బి.యం. పాఠశాల సవతి తల్లులు వారి కష్టాలు అన్నింటిని ఏకరువు పెడుతు ఆ కష్టాలను తట్టుకోలేము అని పాఠశాలను దాని మానాన దాన్ని అనాథగా వదలివేసి పుట్టింటికి వెళ్ళినట్లు వెళ్ళి నెలకు ఒకసారో రెండు సార్లో వచ్చి తాము వదలి వెళ్ళిన అనాథ పాఠశాల ఇంకా చావలేదా అంటు ఒకసారి తొంగి చూచి మరుసటి రోజే తిరిగి ప్రయాణం కడితే ఆలనా పాలనా లేక, అడిగే నాదుడు లేక, ఇష్టం వచ్చినట్లు చెడుతిరిగిన ఈ ఎ.బి.యం. స్కూలు, కాంపౌండు నాశనం కాక మరేమౌతుందో చెప్పండి? చివరకు నేను ఈ వ్యాసం వ్రాస్తున్న ఈ రోజు కూడ అనగా 10-5-2010 సోమవారం నాటికి కూడా సదరు సి.యస్.యం. హైస్కూలు మరణ శయ్యపై ఉన్నప్పటికిని ఆ మరణశయ్య పాఠశాలకు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులుగా కూడ మార్కాపురం వాస్తవ్యులు శ్రీ లక్ష్మీరెడ్డిగారినే నియమించారు గాని, ఇక్కడి వారిని ఎవ్వరిని నియమించటం దేవునికి ఇష్టం లేదు. ఎందుకంటే తన స్వకీయ జనాంగముపై ఆయనకు ఉన్న ప్రేమ అలాంటిది. సమీప భవిష్యత్తులో పూర్తిగ పతనమైపోతున్న ఈ పాఠశాలకు తన స్వకీయలెవరూ? ప్రధానోపాధ్యాయులుగా! ఉండి నిందించబడటం దేవునికి బొత్తిగా ఇష్టం లేదు. అది ఆయన ప్రణాళికలో ఒక భాగమే. ఆయన కృపకు నిదర్శనమే.

**(సశేషం)**

సీరియల్

# సువార్తలలోని యేసు కథ



యేసుప్రభువు యెరూషలేము వైపుగా ప్రయాణం సాగిస్తూ ఇంకా పెరియా ప్రాంతములోనే ఉన్నాడు.

యూదులు శనివారం వంట చేయరు. శుక్రవారం సాయంకాలం సూర్యాస్తమయమునకు ముందుగానే శనివారమునకు కావలసిన వంటలంతా తయారుచేసి ఉంచుకుంటారు.

శనివారం విశ్రాంతి దినమున వంట వండే బాధ్యతలు లేవు గనుక విందులు – బంధువుల ఆహ్వానము అటువంటివి సాధారణంగా జరుగుతుంటాయి. ఇప్పుడు ఆ ఊరిలో పేరు ప్రతిష్టలున్న ఓ పరిసయ్యుడు ఆయనను, ఆయన శిష్యులను భోజనమునకు ఆహ్వానించాడు. సాధారణంగా ధనవంతులు మాత్రమే యేసును విందుకు ఆహ్వానించే స్థోమత కలిగి ఉంటారు. యేసుతో ఆయన శిష్యులు కూడా ఉంటారు. ఆ ఊరిలో శాస్త్రులు, పరిసయ్యులలో ప్రథములు కూడా ఉంటారు.

యేసు ప్రభువు యొక్క క్రియలు మాటలు తిరుగులేనివి. కానీ అవి మనుష్యుల పారంపర్యాచారమునకు వ్యతిరేకమయినవి. అందువలన యూదా ప్రముఖులకు ఆయన ఒక సవాల్ అయ్యాడు. ఆయన ఎక్కడున్నా ఒక అలజడి.

ఇప్పుడు ఆయన భోజనమునకు కూర్చునేటప్పుడు ఆచారాలన్నీ పాటిస్తున్నాడా? లేదా అని చూస్తున్నారు.

అటువంటి సమయములో ఒళ్ళంతా నీరు వచ్చిన రోగి వచ్చి ఆయన కెదురుగా నిలబడ్డాడు. ఇక్కడ ఆ రోగి తనంతట తానే దీనుడై యేసు ప్రభువు యొక్క స్వస్థతా శక్తి మీద నమ్మకంతో వచ్చాడు. సబ్బాతు దినాన యేసు అతనిని స్వస్థపరచి పెద్దల ఆచారాన్ని మీరుతాడో లేదో అని ఆయనను గమనిస్తున్నారు.

యూదుల భోజనము ఒక ప్రత్యేక పద్ధతిలో ఉంటుంది. ( **వాళ్ళకి టేబుల్ మీల్సు తెలియదు. ఆ సంగతి తెలియని తెల్లవాళ్ళు యేసుప్రభువు ప్రభురాత్రి భోజనము ఓ పెద్ద టేబుల్ మీద, పన్నెండు మంది శిష్యులతో కలిసి కూర్చుండినట్లుగా చూపించారు. యేసుప్రభువు ప్రక్కన కూర్చున్నవాడు పందొమ్మిది సంవత్సరముల వయస్సున్న యోహాను. అతనిని ఆడపిల్ల మొహంలా చూపించి, ఆమె మగ్ధలేనే మరియమ్మ అని ఓ తెలివితక్కువ వాడు ఏదో రాస్తే, మరో డబ్బు సంపాదకుడు సినిమా తీస్తే దానిని పట్టుకుని గందరగోళం సృజించారు. అసలు టేబుల్ మీల్సు చెయ్యని ప్రభువు శిష్యులకు కథ అల్లితే రాత తప్పు. ఎవరయినా వాని క్రియల చొప్పున శిక్షపొందినప్పుడు, ప్రపంచమంతా చూస్తారు. ఆ టేబుల్ మీల్సు ఫోటో ఇంట్లో ఉంటుకోవడం కూడా శిక్షార్హమే. విగ్రహారాధనే.)**

యూదులు నేలమీద పరుపుమీద ఎడమచేతిని తలకి ఆనించి అందరి కాళ్ళూ గోడవైపుగా చాపి, వ్యక్తి పండుకొన్నట్లుగా ఉండి కుడి చేత్తో భోజనము చేస్తారు.

ఆ రోగిని చూడగానే ప్రభువు జాలిపడ్డాడు. ఎందుకు వచ్చాడు, ఎలా వచ్చాడు, ఏ సమయములో వచ్చాడు అని ఆయన ఆలోచించలేదు. కానీ తన ప్రక్కన తనతో పాటుగా భోజనమునకు కూర్చున్న వారి హృదయములలో ఎటువంటి ఆలోచనలు మెదులుతున్నవో ఆయనకు తెలుసు.

యేసు తన స్థానములో నుండి లేచి ఆ రోగి యొద్దకు వచ్చి, అతిథులందరిని పరిశీలనగా చూసి, విశ్రాంతి దినమున స్వస్థత పరచవచ్చునా? అని అడిగాడు. నిశ్శబ్దం. ఒక్కరయినా మాట్లాడలేదు. అయితే – రబ్బీల – విశ్రాంతి దినకట్టుబాట్లలో ప్రాణాపాయములో సహాయం చెయ్యవచ్చునని ఉంది. ఇది తెలిసినా ఎవ్వరూ మాట్లాడలేదు. ప్రభువు ఆ రోగి వద్దకు వెళ్ళి అతనిని ముట్టిన వెంటనే అతని శరీరం రంగు మారిపోవటం ప్రారంభమయ్యింది. ముఖంలోకి జీవ కళ వచ్చింది. వెంటనే ప్రభువుకు దగ్గరగా వచ్చి మోకరించబోయాడు.

కానీ ప్రభువు అతనిని బయటకు వెళ్ళమని సంజ్ఞ చేశాడు. ఆ రోగి వెళ్ళిపోయిన తర్వాత మౌనంగా ఉన్న యూదులవైపు చూస్తూ విశ్రాంతి దినమున మీ కుమారుడు గానీ, మీ సొంత గాడిద గానీ, బావిలో పడితే మీరు వెంటనే పైకి లాగి రక్షించరా? అని భోజనమునకు కూర్చున్నాడు.

**(సశేషం)**

# కరుణా స్రవంతి

**యేసుప్రభో॥**

ఈ ప్రపంచంలో ఉత్తమోత్తమైన ప్రతిదీ
నీ పావన హస్తాల్నించే ప్రభవిస్తోంది.
నా దారి మలుపుల్లో చీకటి పొరలు చొరకుండా!
నీ దక్షిణ హస్తం నా శిరసుపైనే ఉంది.
నా కన్నీళ్ళ సెలయేళ్ళలో ప్రతిక్షణం
నీ ప్రేమ జ్యోతి వెలుగుతూనే ఉంది.

**యేసుప్రభో॥**

నీ నిఘాంధ కరుణా స్రవంతిలో
నా జీవిత పాత్రను ముంచి నింపుకున్నా,
నీ చరణద్వయిని సేవించుటకై
నా తనువును రిక్తం చేసుకున్నా,
నా కనులతో నిన్ను దర్శించుటకై
నా హృదయాన్నే నీకు సమర్పించుకున్నా.

**యేసుప్రభో॥**

నీ న్యాయ పీఠం ముందు నిల్చున్నా,
నీ న్యాయ దండాన్నే చూస్తున్నా,
నీ రాకకై నా ఆత్మ నిరీక్షిస్తోంది.
తుది తీర్పుకై ఎదవేగిర పడుతోంది.

**పింగళి పాండురంగరావు**
**నెల్లూరు.**




ప్రసంగములు
పత్రికలో ప్రచురణ
కొరకు పంపవద్దు

# కీ॥శే॥ వై.యస్. చిన్నకొండా రెడ్డి

2

(గత నెల

పాస్టర్ పి. ఐజక్ వరప్రల

...యికి వచ్చినపుడు వీరు పూర్తిగా దేవుని సేవకే తన జీవితాన్ని అంకితం చేసుకుని దైవచింతనలో ఎక్కువ సమయం గడిపేవారు. సువార్త ఎడల ఎంతో ఆసక్తి, అపేక్ష కలిగినవారుగా ఎన్నో గ్రామాలు తిరిగి అనేక ప్రాంతాలలో బహిరంగముగా తన జీవిత సాక్ష్యాన్ని నిర్మొహమాటంగా తెలియజేస్తూ క్రీస్తు సువార్తను ప్రకటించారు. వీరు ప్రతి ఆదివారం ఏదో ఒక గ్రామానికి వెళ్ళి సువార్త ప్రకటించేవారు. ఈ నేపథ్యంలో వీరు మడూరు, బలపనూరు, ఎద్దులయేనె, బెస్తవారిపల్లె గ్రామాలు ఎక్కువ వెళ్ళేవారు. పులివెందుల పట్టణ ప్రధాన కూడలిలో నిలబడి తాను ఏ విధంగా సత్యదేవుడైన యేసుక్రీస్తును తెలుసుకున్నారనే విషయం, తన జీవితంలో ఆయా పరిస్థితులలో, కష్టాలలో ప్రభువు ఏ విధంగా సహాయం చేసారో ఓ సాక్ష్యరూపములో బహిరంగంగా అందరి ఎదుట నిర్భయంగా ప్రకటించిన వ్యక్తి.

దైవజనులకు, దైవపరిచర్యకు ఆర్థిక సహాయం చేయడంలో ఎంతో శ్రద్ధ కనపరిచేవారు.

మొదటినుండి పులివెందుల ప్రాంతంలో వై.యస్. కుటుంబాలకు గొప్ప రాజకీయ చరిత్ర ఉంది. వీరికున్న రాజకీయ అనుభవం, సామాజిక స్పృహ, నాయకత్వపు లక్షణాలు, వీరి సహజ విలక్షణం. ప్రజలకు అత్యంత చేరువై ప్రజలందరితో మమేకమై ఉండేవారు. ప్రజాసేవయే పరమావధిగా భావిస్తూ, మంచి రాజకీయ చరిత్ర కల్గిన కుటుంబము నుండి వచ్చిన వై.యస్. చిన్న కొండారెడ్డిగారు 1966సం॥ పులివెందుల పంచాయితీ ఎన్నికలకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పంచాయితీ ప్రెసిడెంట్‌గా 1966–1971 సంవత్సరముల వరకు తన పదవీకాలన్నీ ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు.

అక్కరలో ఉన్నవారికి శక్తివంచన లేకుండా సాయపడేవారు. వారు చేసే ఏ సహాయమైనా వేరొకరికి తెలియకుండా గోప్యంగా చందరో జీవితాలకు ఓ దారి చూపిన ధర్మశీలి. ఎంతో మందికి చదువులు చెప్పించారు. వివాహాలు చేసారు. వీరి సహాయం పొందినవారు ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగారు. ఈ నాటికి చిన్న కొండారెడ్డిగారు చేసిన సహాయాలను ఎంతో కృతజ్ఞతాభావంతో జ్ఞాపకం చేసుకుంటున్నవారు ఎందరో ఉన్నారంటే అతిశయోక్తికాదు.

వయసు పైబడే కొద్ది వ్యాపార, కుటుంబ బాధ్యతలు నెమ్మదిగా తన కొడుకులకే అప్పచెప్పి, 1979 సంవత్సరంలో కుమార్తెలకు, కుమారులకు భాగపరిష్కారాలు చేసారు. 1980 సం॥ నుండి తన చిన్న కుమారుడైన జోసఫ్ రెడ్డిగారి ఇంటిలోనే ఉంటూ వచ్చారు. వ్యవసాయంలో చన్న కొడుకుకు తోడుగా ఉండాలని అక్కడే తన జీవితం చివరి కాలమంతా గడిపాడు.

టెలిఫోను ద్వారా బిడ్డల క్షేమ సమాచారాలు, యోగక్షేమాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండేవారు. తనకు శక్తి ఉన్నంత వరకూ క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం మందిరానికి వెళ్తూండేవారు.

చివరికి 1993 నవంబర్ 14వ తేదిన తన తుదిశ్వాస విడిచి నిత్య విశ్రాంతిలోకి ప్రభువు నందు నిద్రించారు. ఒక మహోన్నత విలువలతో నిండిన వీరి జీవితం క్రమశిక్షణతో కూడిన వీరి అనుభవాలు అనేక మందికి ఆదర్శం, అసమానం, దేవునికి స్తోత్రం..!

**శ్రమభారంతో కృంగిన మనసా**
**సిలువక్రింద చితికిన మనసా, తెలుసుకో**
**నీ అపార నష్టమే నీ అంతులేని లాభం,**
**త్యాగమే నీ బ్రతుకున తరగని నిధి**
**ఎకరాలనిండా పూసిన పూలన్నీ కలిపితే**
**ఒకటి రెండు చుక్కల పరిమళమవుతుంది.**

**(సశేషం)**

# North East West South వార్తలు

## కర్ణాటకలో క్రైస్తవుల అరెస్ట్

ఆగష్టు 15, మాండ్య : కర్ణాటక రాష్ట్రంలోని మాండ్య జిల్లాలో స్వాంతంత్ర దినోత్సవమున రాజ్యాంగం కల్పించిన మత స్వాంతంత్ర్యమును కాలరాస్తు ఇద్దరు క్యాంపస్ క్రూసేడ్ ఫర్ క్రైస్ట్ అనే సంస్థ సభ్యులను అరెస్ట్ చేశారు.

మాండ్యలో ఓ ప్రార్ధన కూడిక జరుగుతున్న సమయంలో సుమారు 30 మంది క్రైస్తవ వ్యతిరేక మతోన్మాద తీవ్రవాదులు దాడి చేశారు. అదే సమయంలో పోలీసువారు వారితో ప్రవేశించి జరుగుతున్న పరిణామాలను వేడుక చూస్తున్నవారివలె ప్రేక్షక పాత్ర వహించారు. ఇద్దరు పాస్టర్లను 10 మంది క్రైస్తవ విశ్వాసులను అరెస్ట్ చేశారు. వీరిపై అన్యమత ప్రచారం కేసు నమోదు చేశారు.

## పాస్టర్‌పై మతమార్పిడి కేసు, గ్రామబహిష్కరణ

19 ఆగష్టు, బాగల్‌కోట్ : బాగల్‌కోట్ జిల్లా. ముగ్ధోల్ తాలుకా ధవళేశ్వరం గ్రామంలో ఆగష్టు 19వ తేది గురువారం రాత్రి 8గం॥ల ప్రాంతంలో పాస్టర్ హనోక్ మహదేవ్ ఇనాచి, సిస్టర్ తార మరియు సిస్టర్ గౌరి అనే క్రైస్తవులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

సిస్టర్ తార, సిస్టర్ గౌరి ఇద్దరు యూత్ విత్ ఎ మిషన్ (వైవామ్, ఘటప్రభ)కు చెందిన వారు. పాస్టరు హనోక్ ధవళేశ్వరం గ్రామంలో గత 10 సంవత్సరాల నుండి లివింగ్ వాటర్ ఫుల్ గాస్పల్ చర్చ్‌ని నడిపిస్తూ, అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తుండేవాడు.

స్థానిక క్రైస్తవులకు 'జీసస్' సినిమాను చూపించాలని కొరిన పాస్టర్ అభ్యర్ధన మేరకు తార, గౌరిలు సినిమాను ప్రదర్శించడానికి ధవళేశ్వరం చేరారు. సినిమా క్రైస్తవులకు ప్రదర్శించె సమయంలో భజరంగదళ్ మరియు ఆరెస్సెస్ అనే హైందవ అతివాద సంస్థ సభ్యులు సుమారు 50 మంది ప్రదర్శనపై దాడిచేసి మతమార్పిడి చేస్తున్నారంటూ దుర్భాషలాడి ప్రొజెక్టర్‌ను ధ్వంసం చేశారు.

మహాలింగపూర్ పోలీస్‌స్టేషన్‌కి విషయాన్ని తెలియజేయగా ఆ రాత్రి జీపునిండా పోలీసువారు వచ్చి, వివరాలు విచారించకుండా పాస్టర్ హనోక్‌ని క్రైస్తవ సహోదరీలను అరెస్ట్‌చేసి తీసుకెళ్ళారు.

ఓ క్రైస్తవ సంస్థ ఒత్తిడితో ఆ రాత్రి 10 గంటలకు స్త్రీలను విడిచిపెట్టారు. పాస్టర్ హనోక్‌ను స్టేషన్‌లోనే ఉంచి ఐ.పి.సి. సెక్షన్ 107 క్రింద కేసు నమోదుచేసి ధవళేశ్వరం గ్రామం విడిచివెళ్ళాలని ఆదేశించారు.